VISALAANDHRA Phone 5301 ఉదయం 26.5.69 ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

703011

సంపుటి 19 సంచిక 66] విజయవాడ 26—5—1969 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44—00	....	రు. 58—00
6 నెలలకు	22—00	....	29—00
3 నెలలకు	11—25	....	14—50
నెలకు	3—75	....	5—00

తుపాను బాధితులకు మద్రాసు గవర్నరు విరాళం

ఉదకమండలం, మే 25

ఆంధ్రప్రదేశ్ తుపాను బాధితుల సహాయనిధికి మద్రాసు గవర్నరు శ్రీ ఉజ్జలసింగ్ వెయ్యిరూపాయలను యిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి నేడొక సందేశాన్ని పంపుతూ రాష్ట్రంలో సంభవించిన విపత్తుకు శ్రీ సింగ్ తన విచారాన్ని వ్యక్తం చేశారు.

చెన్నారెడ్డి, అమోస్‌ల దుష్ట పథకాలను ప్రతిఘటించండి

రాష్ట్ర ప్రజానీకానికి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం విజ్ఞప్తి

పరిస్థితిని యెదుర్కోలేని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

హైదరాబాద్, మే 25

"వేర్పాటు దారులైన డా॥యం. చెన్నారెడ్డి, అమోస్‌లు కయ్యానికి కాలుదువ్వుతూ ప్రజలను హింసాయుత చర్యలకు, రక్తపాతానికి పురికొల్పుతున్నారనీ, వారి దుష్ట పథకాలను వివేకవంతులైన రాష్ట్ర ప్రజానీకం ప్రతిఘటించాలని" విజ్ఞప్తిచేస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం నేడొక ప్రకటనచేస్తూ విజ్ఞప్తిచేసింది.

పరిస్థితిని యెదుర్కొనలేని రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ ప్రకటన పూర్తిపాఠం ఈలా ఉంది:

ప్రజాసమితి నాయకుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, తెలంగాణా ఎన్. జీ. వో. యూనియన్ నాయకుడు శ్రీ కె. ఆర్. ఆమోస్‌లు, కయ్యానికి కాలుదువ్వుతూ పజలను రెచ్చగొడుతూ ఇటీవలచేసిన ప్రకటనలు సహజంగానే విజ్ఞులైన వారందరికీ ఆందోళన కలిగించాయి.

తమ డిమాండ్‌ను ప్రభుత్వం అమలు జరపనట్లయితే 'రక్తపాతం, ఆస్తినష్టం' తప్పవనీ, 'మన ఉప్పు - పులుసూ తింటూ ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపరచని మహారాష్ట్రుల, గుజరాతీల విషయంలో 'రక్తపాతం, ఆస్తినష్టం' తప్పవనీ జూన్ 15నాటికి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చెయ్యబడక పోయినట్లతే 'రక్తపాతం' 'విధ్వంసం' తప్పవనీ డాక్టర్ చెన్నారెడ్డి విస్పష్టమైన ప్రకటన చేశారు.

ఈ హింసా చర్యలను, విధ్వంసకాండను వారు ఎవరికి వ్యతిరేకంగా ఉద్దేశించారు?

తెలంగాణాలోని ఆంధ్ర ప్రాంతీయులపై హింసాకాండను రెచ్చగొట్టి, తద్వారా విజయవాడ వంటి ఆంధ్ర ప్రాంతాల్లో నివసిస్తున్న బీద తెలంగాణా ప్రాంతీయులపై కొందరు స్వార్థపరులైన ఆంధ్ర ప్రాంతీయులు, ప్రతి హింసాచర్యలకు పూనుకొనేలా చేసి, రెండు మాసాల క్రితం కోదాడు, శ్రీశైలం మొదలైన ప్రాంతాల్లో జరిగినటువంటి సంఘటనలను పునరావృత్తి మొనర్చాలన్నదే వారి దుష్టపన్నాగం. ఆ విధంగా రాష్ట్ర విభజనను తప్పనిసరి చెయ్యటమే వారి ఉద్దేశం.

నీతి నిజాయితీలు లేని యీ నాయకులు దురుద్దేశపూర్వకంగా అనుసరిస్తున్న విధానం చాలా ప్రమాదకరమైన పరిణామాలకు దారి తీస్తుంది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి తన సభ్యులపై ఎటువంటి అదుపూ ఉన్నట్టు లేదు. ఏ కాంగ్రెసువాదికి ఏదితోస్తే అది చేసెయ్యవచ్చు. తాను గద్దెపై సుస్థిరంగా ఉండేందుకు జరిపే కృషే రాష్ట్ర సమైక్యతా సాధనకు చెయ్యవలసిన కృషిగా రాష్ట్రముఖ్యమంత్రి పరిగణిస్తున్నట్టు కనిపిస్తోంది. పోతే, కేంద్ర ప్రభుత్వం దారుణమైన అలసత్వ ఔదాస్య వైఖరులు అవలంబిస్తోంది. ఆర్థిక, ఉద్యోగాల విషయంలో చట్టబద్ధమైన హామీలు, ప్రాంతీయ కమిటీకి మరిన్ని అధికారాల అప్పగింత విషయంలో భారత ప్రభుత్వం

[మిగతా 2వ పేజీలో)



16 వ తేదీన ఒంగోలువద్ద సముద్ర తీరాన్ని తాకిన వాయుగుండం 19 వ తేదీ వరకు కోస్తాలో ఏ విధంగా పయనించిందీ తెలిపే చిత్రం - నల్లటి భాగం.

చెన్నారెడ్డి గృహం ముందు "ధర్నా"

హైదరాబాద్, మే 25

ప్రత్యేక తెలంగాణా ఆందోళన రెండవ ఘట్టం రేపు ప్రారంభం కానుండగా ప్రజా సమితి నూతన అధ్యక్షుడు మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నివాసగృహం ఎదుట నేడు కొందరు విద్యార్థులు ధర్నా జరిపారు.

ప్రదర్శకులు, ప్లే కార్డులు చేబూని చెన్నారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. పాఠశాలలను, కళాశాలలను పునఃప్రారంభించాలని పరీక్షలు నిర్వహించాలని నినదించారు. పోలీసులువచ్చి ప్రదర్శకులను చెదరగొట్టారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలోని ఇంజనీరింగ్ కళాశాల వద్ద తెలంగాణా ఆందోళనకారులు నేడొక ఆర్. టి. సి. బస్సుమీద రాళ్ళవర్షం కురిపించారు. బస్సు బాగా దెబ్బతిన్నది.

యడవల్లి సమితిలో రు. 2 కోట్ల పంట నీటిపాలు

యడవల్లి మే 25

కృష్ణాజిల్లా యడవల్లి పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ బొప్పన జోగేశ్వరరావు యిలా ప్రకటిస్తున్నారు.

భారీ వర్షం పెనుగాలుల మూలంగా, మండవల్లి మీతలోని, దాళ్వాపంట, సుమారు 50 వేల ఎకరములు నీటిపాలైనాయి. యకరము 1 కి రు. 400 చొప్పున, నష్టము [illegible] 2 కోట్ల రూపాయల విలువగల [illegible] మొలకెత్తి రైతుల చేతికి [illegible]డా పోయినది. ఖరీఫ్ పంటకుపోసిన [illegible] పోయినవి. సుమారు 150 పశువులు [illegible]యినవి. వీటిలోకొన్నిటికి పాకలు కొట్టుకపోవుటవలన ప్రాణనష్టం కలిగినది. హెచ్చు [illegible] పశువులు చలిగొని చనిపోయినవి.

1 ఈపరిస్థితులలో ప్రభుత్వం రైతులకు సార్వా వరి విత్తనములు ఉచితముగా సరఫరాచేయ వలసియున్నది.

2 అన్ని రకముల, ఋణములు ద్ర్రిసేని చెల్లుపడుచూపు అవవలయును.

3 వడ్డీలేకుండా దీర్ఘకాలపు ఋణములు రైతులకు మంజూరు చేయవలయును.

వాతావరణం

రేపు సాయంత్రం (మే 26)లోపు కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో చెదురు మదురుగా వర్షం పడవచ్చునని వాతావరణ పరిశోధన కార్యాలయం ప్రకటించింది.

విద్యార్థులకు డా॥ రావాడ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 25

ఈ నెల 28 వ తేదీన సాయంత్రం 5-30 గంటలకు లాండ్‌స్కేప్ గార్డెన్స్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రావాడ సత్యనారాయణ ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాల నాయకులతో ముచ్చటిస్తారు.

వైస్ - ఛాన్సలర్‌గా నియమితులైన అనంతరం డాక్టర్ రావాడ ప్రప్రథమంగా వివిధ విద్యార్థి నాయకులను పరిచయం చేసుకుంటారు.

వివిధ విద్యార్థి నాయకుల్ని కల్సుకుని వారిని తదగతులకు, పరీక్షలకు హాజరు కావల్సిందిగా నచ్చచెప్పుతానని డాక్టర్ రావాడ పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

జడ్చర్లలో కాల్పులు

4 గురికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, మే 25

ఇక్కడకు 50 మైళ్ళ దూరంలో వున్న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో నేటి మధ్యాహ్నం రాళ్ళు రువ్వుతున్న వ్యక్తులపై పోలీసులు కాల్పులు జరిపారు.

పోలీసు కాల్పులలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ఆసుపత్రిలో చేర్పినట్లు ఇక్కడికి అందిన సమాచారంబట్టి తెలుస్తోంది.

ఇంకా పూర్తివివరాలు అందలేదు.

తుపాను ఫలితంగా రైల్వే వ్యాగన్ల మార్పిడి రద్దు

న్యూఢిల్లీ, మే 25

ఆంధ్రప్రదేశ్‌లో యిటీవల వచ్చిన పెను తుపానువలన దక్షిణమధ్య రైల్వేలోని దోర్నకల్ - విజయవాడ - గూడూరు సెక్షన్ రైలు మార్గాలకు ఏర్పడిన గండ్లవలన వివిధ రైల్వేలకు చెందిన రైల్వే వ్యాగన్ల మార్పిడి కార్యక్రమాన్ని పూర్తిగా రద్దుచేశారు.

దక్షిణ మధ్య రైల్వే, ఆగ్నేయ రైల్వే మధ్య ప్రతిరోజూ వాల్తేరువద్ద జరిగే రైల్వే వ్యాగన్ల మార్పిడికార్యక్రమాన్ని పూర్తిగా రద్దుచేశారు. దీనితోపాటు దక్షిణ రైల్వే, దక్షిణ మధ్య రైల్వేలమధ్య గూడూరువద్ద జరిగే 800 రైల్వే వ్యాగన్ల మార్పిడిని కూడా రద్దుచేశారు. ప్రతిరోజూ బల్లార్షామీదుగా దక్షిణాదినుండి ఉత్తరాదికిపోయే 300 వ్యాగన్ల ప్రయాణానికి అటంకం ఏర్పడింది.

ఒక్క ద్రోణాచలం మీదుగా మాత్రమే ప్రస్తుతం ఉత్తర-దక్షిణాలమధ్య రైళ్ళు ప్రయాణం చేస్తున్నాయి. ఈ మార్గంకూడా మెయిల్, ఎక్స్‌ప్రెస్‌ల ట్రాఫిక్‌తో రద్దీగా వుండటంవలన గూడ్సు రవాణాను 50 శాతం మేరకు తగ్గించవలసి వచ్చింది.

రైల్వేలు మార్గాల్లో ఏర్పడిన గండ్లవలన దోర్నకల్ - విజయవాడ - గూడూరు సెక్షన్‌లో ప్రతిరోజూ ప్రయాణంచేసే 15,000 వ్యాగన్లు నిలచిపోవలసి వచ్చింది.

కమ్యూనికేషన్లు పునరుద్ధరించి నప్పటికి పూర్తిస్థాయిలో రాకపోకలు తిరిగి ప్రారంభం కాలేదు. రైలుమార్గాలని పేర్లుబాగాపటిష్టవంతం చేసేంతవరకు పూర్తి స్థాయిలో రైళ్ళ రాకపోకలు సాధ్యంకాదు.

భువికి దిగవస్తున్న అపోలో - 10

అంతరిక్ష కేంద్రం, హౌస్టన్, మే 25

భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 11-45 గంటలకు 57 గంటల, 27 నిమిషాలు ప్రయాణం చేసిన విమ్మట అమెరికన్ అంతరిక్ష నౌక అపోలో-10 భూమికి 2,84,107 కిలో మీటర్ల దూరంలో వుందనీ, గంటకు 5547 కిలో మీటర్ల వేగంతో భూమికి తిరిగి వస్తోందనీ అంతరిక్ష నౌకా కేంద్రం ప్రకటించింది.

అంతరిక్ష యాత్రికులు నిద్రిస్తున్నట్లుకూడ ఆ కేంద్రం తెలియ జేసింది.

తొలివార్తలు

హౌస్టన్, మే 24

చంద్రునిచుట్టూ 31 వ ప్రదక్షిణను పూర్తి చేసుకొని అపోలో 10 భూమికి తిరుగు ప్రయాణాన్ని సాగించింది.

చంద్రుని కక్ష్యను ఛేదించుకొని భూమి దిశగా ప్రయాణించే నిమిత్తం అపోలో మాండర్ స్టాఫోర్డ్ రాకెట్‌ను ప్రేల్చారు. రాకెట్‌ను ప్రేల్చినపుడు అపోలో చంద్రునికి రెండవవైపున వున్నది.

చంద్రుడు కమలిన రంగులో వున్నాడనీ, అగ్నిపర్వతాలవల్ల ఏర్పడినట్లు అప్పటప్పుడు తెల్లని మచ్చలున్నాయని కమాండర్ తెలిపారు.

అపోలో ప్రయాణ వివరాలు

గత ఆదివారం కేప్ కెన్నెడీలో ప్రయోగించిన అపోలో-10 చంద్రుణ్ణి చేరుకునేందుకు 2,50,000 మైళ్ళు ప్రయాణించింది. చంద్రుని చుట్టు 31 సార్లు ప్రదక్షిణచేసింది. చంద్రునిపై దిగకుండానే దిగేందుకు అవసరమయ్యే ప్రయోగాన్ని చేసింది. చంద్రశకటం (లూనార్ మాడ్యూల్)లో చంద్రునికి 9.5 మైళ్ళదూరంగా యాత్రికులు వెళ్లారు, మాతృనౌకతో చంద్రశకటాన్ని అనుసంధానం గావించారు.

భూమికి తిరుగు ప్రయాణం ప్రారంభమైంది. దక్షిణ పసిఫిక్ సముద్రంలో సోమవారంనాడు అపోలో 10 దిగుతుంది.

బెంగాల్ మంత్రి నిరశనం విరమణ

కలకత్తా, మే 25

విద్యుచ్ఛక్తి కార్మికులచే 81 గంటలపాటు ఘెరావో చేయబడిన పశ్చిమబెంగాల్ వాణిజ్యమంత్రి శ్రీ సుశీల్‌ధారా ఆస్పత్రిలో చేర్పబడిన తరువాత నిరాహారదీక్షను విరమించినట్లు అధికార ప్రకటనద్వారా తెలుస్తుంది. ఘెరావోకు వ్యతిరేకంగా ఆయన నిరాహారదీక్ష చేయుచున్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల ననుసరించి పోలీసులు శ్రీ ధారాను ఘెరావోనుంచి తప్పించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించింది, రక్తపుపోటుకూడా క్షీణించినట్లు తెలుస్తోంది.

శ్రీ ధారాను ఆస్పత్రిలో చేర్పించవలసిందిగా సూచిస్తూ డాక్టర్లు కాలోపున్న ఆరోగ్య మంత్రి ముఖ్యమంత్రికి వార్త పంపారు.

ఆయన సూచన ప్రకారం శ్రీ ధారాను సిలిగురి ఆస్పత్రిలో చేర్పవలసిందిగా ముఖ్యమంత్రి పోలీసులకు ఆదేశాలిచ్చారు. చికిత్స చేయించుకోవలసిందిగా శ్రీ ధారాను ముఖ్యమంత్రి రేడియోగ్రాం సందేశంద్వారా తెలియజేశా.

శ్రీ ధారాను ఆస్పత్రిలో చేర్పటానికి కార్మికులు ఎలాంటి ఆటంకాన్ని కలుగజేయలేదు

తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘంలో చీలికలు

హైదరాబాద్, మే 25

త్వరలో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయకపోతే భారీఎత్తున రక్తపాతం, విధ్వంసకాండ జరగ గలదని అమోస్ బాధ్యతారహితంగా చేసిన ప్రసంగాలు తెలంగాణా ఎన్. జి. ఓ సంఘంలో చీలికలు సృష్టించినట్లు కనబడుతుంది.

ఆందోళనలో తిరిగి పాల్గొనబోమని పలువురు ఎన్. జి. ఓ. ఉద్యోగులు అప్పుడే కుండ బద్దలు కొట్టినట్లు ప్రకటించారు. పరిస్థితులు తారాస్థాయికి చేరుకోవడంతో ఎన్. జి. ఓ. సంఘంలో చీలికలు తప్పనిసరి అనిపిస్తోంది.

ఇటీవల జరిగిన తెలంగాణా ఎన్.జి.ఓల సంఘం కార్యవర్గ సమావేశంలోనే అనేకమంది సభ్యులు అమోస్ ప్రేలాపనలకు తీవ్ర అభ్యంతరం తెలియజేశారు.

ప్రత్యేక తెలంగాణా రాజకీయనినాదం చేపట్టడానికి, డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వున్న తెలంగాణా ప్రజాసమితితో సన్నిహిత సంబంధం పెట్టుకోవడానికి ఎన్. జి. ఓ. సంఘానికిగలహక్కు ఏమిటని కొందరు సభ్యులు నిలదీశారు.

అమోస్ అభిప్రాయాలకు విముఖతచూపే సభ్యులు అమోస్‌ను తొలగించి మరొకొత్త అధ్యక్షుని ఎన్నుకొనడానికి ప్రయత్నాలు ప్రారంభించారని తెలుస్తోంది.

తెలంగాణా ఎన్.జి.ఓ. టీచర్సు యూనియన్ల గుర్తింపు రద్దు

సర్వీసునుంచి అమోస్‌ను బర్తరఫ్ చేస్తూ గవర్నరు ఉత్తర్వు

హైదరాబాద్, మే 25

తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘం, రాష్ట్ర టీచర్స యూనియన్‌ల గుర్తింపును రాష్ట్రప్రభుత్వం నేడు ఉపసంహరించింది. అమోస్‌ను ఉద్యోగంనుంచి గవర్నర్ తొలగించారు.

తెలంగాణా ఆందోళన సందర్భంగా గత ఏప్రిల్ నెల 15 వ తేదీన సమ్మెలో పాల్గొన్న కారణంగా వీటి గుర్తింపును రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించింది.

ఎన్. జి. ఓ; టీచర్సు యూనియన్‌ల ఖండన

ఎన్. జి. ఓ; టీచర్సు యూనియన్‌లు విడివిడిగా ఒక పత్రికా ప్రకటన చేస్తూ, తమ సంఘాలగుర్తింపును ఉపసంహరించినందుకు ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు.

ప్రభుత్వ ఉత్తర్వును లక్ష్యపెట్టవలదని తమ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ, తమ వివిధ కోర్కెల సాధనకు పోరాటం ఉధృత పర్చవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర టీచర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. రామబ్రహ్మం ప్రభుత్వ ఉత్తర్వులను ఖండిస్తూ, ప్రభుత్వం నిర్బంధ సాధింపు చర్యలకు దిగిందని విమర్శించారు. యూనియన్ చట్టబద్ధ కార్యకలాపాలను ప్రభుత్వం అణగదొక్కచూస్తోందని పేర్కొన్నారు.

ఈ ఉత్తర్వువల్ల, ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు తెలంగాణా టీచర్ల మద్దతు మరింత అధికమౌతుందన్నారు.

గుర్తింపు ఉపసంహరణకు నిరసన తెలియజేస్తు తెలంగాణా ఎన్. జి. ఒ. సంఘం, ప్రధానికి, కేంద్ర హోమ్‌మంత్రికి టెలిగ్రాములు పంపింది.

గుర్తింపు ఉపసంహరణ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఉత్పన్నం కాగలవని యన్. జి. ఓ. సంఘం హెచ్చరించింది.

ఉద్యోగం నుంచి అమోస్ బర్తరఫ్

తెలంగాణా ఎన్. జి. వో సంఘ అధ్యక్షుడు ఆమోస్‌ను ఉద్యోగంనుంచి తొలగించుతూ ఉత్తర్వులు జారీచేయబడ్డాయి. ఈ ఉత్తర్వులు నిన్నటినుంచి అమలులోకి వస్తాయి.

ఉత్తర్వులో ఈ క్రిందివిధంగా వుంది:

"రాష్ట్ర భద్రతా ప్రయోజనాల దృష్ట్యా, భారత రాజ్యాంగంలోని 311 నిబంధనలోని 20 వ క్లాజ్ ప్రకారం ఎటువంటి విచారణ జరపవలసిన అవసరం లేకుండానే తక్షణం తొలగించడానికి గవర్నర్ నిర్ణయించారు."

ఎన్. జి.ఓ సంఘ టెలిగ్రాం

తెలంగాణాలో పరిస్థితి అంతకంతకూ దిగజారి, చేయిజారి పోతున్నందుకు తక్షణం జోక్యం కల్పించుకోవలసిందిగా ఎన్.జి.ఓ. సంఘం నేడు రాష్ట్రపతికి, ప్రధానికి టెలిగ్రామ్ పంపినది.

తుపానువల్ల పాల సరఫరాకు అంతరాయం

విజయవాడ, మే 2

తుపానుమూలంగా కృష్ణా, గుంటూరు జిల్లాలలో అనేక పశువులు మరణించినందువల్ల హైదరాబాద్, సికిందరాబాద్‌లకు చేసే పాలసరఫరాకు తీవ్రమైన అంతరాయం కలిగింది.

ఈ విపత్తువల్ల పాల పుత్పత్తిదారులకు నెలకు రు. 5 లక్షల నష్టం వస్తుందనీ పాల కమీషనర్ శ్రీ సంజీవరెడ్డి యు. యన్. ఐ. విలేఖరికి తెలియజేశారు. రాబోవు మూడు నెలల్లో ఈ జిల్లాలలో పాలసేకరణ అంతంత మాత్రంగా వుండగలదన్నారు.

దేశంలో 92 లక్షల రేడియోసెట్లు

న్యూఢిల్లీ, మే 25

1968, డిసెంబర్ 31 వ తేదీకి భారతదేశంలో లైసెన్స్ పొందిన రేడియోసెట్లు 92 లక్షలున్నాయి. స్వాతంత్ర్యంరాక పూర్వం 2,75 లక్షల రేడియో లున్నాయి. అంటే, స్వాతంత్ర్యంరాక పూర్వం కన్న ప్రస్తుతం రేడియోసెట్లు 33 రెట్లు అధికంగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, బెంగాల్‌ల 10 లక్షలుపైగా లైసెన్సులున్న రేడియోలున్నాయి. 1947 ఆగస్టులో కన్న ప్రస్తుతం 4 రెట్లు అధికంగా వున్నాయి.

68 వ సంవత్సరంలో లైసెన్సులు 16 లక్ష 18 వేల రేడియోలను పట్టుకోవటం జరిగింది. 68 మొదటిభాగంలో 3 లక్ష 50వేల రేడియోసెట్లకు లైసెన్సులు మంజూరు చేయబడ్డాయి.


నేడే మీటిక్కెట్లను అడ్వాన్సుగా బుక్ చేసుకోగలరు. ఉదయం 9గం॥50ని॥ నుండి అడ్వాన్సు బుకింగ్ కలదు.

మే 28 విడుదల!
(ఉదయం ఆటతో ప్రారంభం!)

శ్రీరాజ్ ఆర్ట్ ఫిలింస్ సమర్పించు
విచిత్ర కుటుంబం

దర్శకత్వం:
కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాత:
వి.కె.వి.సుంకవల్లి

ఆంధ్రా-నిజాం:
విజయా
సైజాం:
ఉషాఫిలింస్

VIJAYA

వేర్పాటు ధోరణి మన అభివృద్ధిని వెయ్యేళ్లు వెనక్కు నెడుతుంది

విశాలాంధ్ర

1969 మే 26 సోమవారం

ఉపప్రధాని మురార్జీదేశాయ్

గత గురువారం జరిపిన విలేకరుల సమావేశంలో ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ తనపై పార్లమెంటులో చేసిన ఆరోపణలకూ విమర్శలకూ సమాధానం చెప్పేందుకు పూనుకున్నారు. ఈ పని కోసం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేయటమే అసాధారణం, ఉపప్రధాని హోదాలోవున్న వ్యక్తి చేయదగిన పనిగాదు. దీనికి తోడు సమావేశంలో ఆరోపణల కిచ్చిన సమాధానాలు సంతృప్తి కలిగించటంకంటె మరింత సందేహాలకే తావిచ్చాయి.

ఈ ఆరోపణలను లోక్ సభలోనూ, రాజ్యసభలోనూ చేసిన వారు వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ వ్యక్తులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ భూపేష్ గుప్తా, యస్. యస్. పి. నాయకులు శ్రీ మధులిమాయే, కాంగ్రెస్ సభ్యులు శ్రీ చంద్రశేఖర్.

వీరు నిర్దిష్టమైన, సహేతుకమైన విషయాలను పార్లమెంటులో బయటపెట్టారు. బిర్లా సంస్థలకు సంబంధించిన అక్రమ వ్యవహారాలనూ, ఈ వ్యవహారాలలో ఆర్థిక మంత్రిగా శ్రీ మురార్జీ పాత్రనూ గురించిన సమాచారం అందించారు.

మొత్తం విషయాలపై సమగ్రవిచారణ జరపమనికోరారు,

తనపై మందలింపులూ, బెదిరింపులూ చేసిన అనంతరం గూడా విచారణ జరపటం అవసరమనే డిమాండును శ్రీ చంద్రశేఖర్ పునరుద్ఘాటించారు.

సంపద కూడగట్టుకోవటంలో పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలు అనుసరించే అక్రమ మార్గాలనూ, అనుచిత పద్ధతులనూ అరికట్టటమే యీ విచారణ కోరటంలో తన ఉద్దేశమని వివరించారు.

1963-64 సంవత్సరం, 1966-67 సంవత్సరాల మధ్య మూడేళ్ళలో బిర్లాసంస్థల ఆస్తిపాస్తులు రు. 290 కోట్ల నుండి రు. 511 కోట్లకు పెరిగిన విషయంతెలిసిన ఏఒక్కరికైనా ఈ విచారణ అవసరం అర్థమవుతుంది.

'కమిషన్ ఆఫ్ ఎన్‌క్వైరీ' చట్టంక్రింద బిర్లా వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపనవసరంలేదని నిర్ణయించటంవల్ల తాము సక్రమంగా వ్యవహరించలేదనే అనుమానాలు దేశంలో వున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ సందర్భంలో చెప్పటం గమనించాలి.

"ప్రజలనుండి ఈ సమస్యను ఇకమీదట మభ్యపరచటం అసంభవమంటూ" ఏప్రిల్ 8 వ తేదీన 67 గురు సుప్రీంకోర్టు న్యాయవాదులులొక సంయుక్త ప్రకటన చేశారు.

"తమ ఆర్థిక లావాదేవీలను గురించి అత్యున్నత న్యాయ[illegible]తో గానీ నిష్పాక్షిక ట్రిబ్యునల్‌ముందు విచార[illegible]యానికి జంకే వారెవరైనా ప్రభుత్వ హోదాలనుండి వైదొలగటం ఉచితమ"ని ఆ ప్రకటనలో చెప్పారు.

పార్లమెంటులో బాధ్యత గల సభ్యులు నిర్దిష్టమైన నేరారోపణలుచేసి, వాటిని న్యాయ విచారణకు పెడితే రుజువు పరిచేందుకు సిద్ధంగా వున్నామని విస్పష్ట ప్రకటన చేసినప్పుడు ఏ మాత్రం ఆత్మగౌరవం, నిజాయితీ వున్నవారైనా అలాంటి విచారణకు సిద్ధపడి తమ నిర్దోషిత్వాన్ని రుజువుపరుచుకోవడం కనీస ధర్మం.

ఈ మార్గాన్ని తిరస్కరించి పత్రికా విలేకరుల సమావేశాల ద్వారా తన్ను తాను సమర్థించుకో జూడటం అసాధారణమే గాక అసమంజసం గూడా.

ఎంతో స్పష్టంగా, వివరాలతో సహా చూపిన నేరాలకు ఉపప్రధాని ప్రకటన సమాధానం కాజాలదు. ఏ ఒక్క అంశంమీదా ఆయన నిర్దోషిత్వాన్ని రుజువు చేయజాలదు.

ఇప్పటికైనా "కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్" చట్టం క్రింద న్యాయ విచారణకు సిద్ధపడి తన నిజాయితీని రుజువు పరుచుకోనంతకాలం శ్రీ మురార్జీ కిది మాయని మచ్చ అనే విషయం మరొకసారి చెప్పదలచుకున్నాం.

విజయవాడ తుపాను బాధితులు:

సహాయ కార్యక్రమాలలో లోటుపాట్లు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 26

ఎన్నడూ కనీ వినీ ఎరగని తుపానుతో ఈనెల 17 వ తేదీనుండి స్తంభించిన విజయవాడ పట్టణప్రజల జీవితం ఇప్పుడిప్పుడే స్థిమితపడుతున్నా, ఇళ్ళు కూలిపోయిన వేలాది ప్రజానీకం పరిస్థితిలో మాత్రం ఏట్టిమార్పు లేదు.

ఈ తుపానులో విజయవాడలో దాదాపు ఆరు వేల యిళ్ళవరకు కూలిపోయి వుంటాయన్నది, అనధికార అంచనా. 25 వేల మంది నిలువ నీడలేక నిరాశ్రయులై శిబిరాలలో చేరారు.

వారి సహాయం నిమిత్తం పలు చర్యలు చేపట్టబడ్డాయి. ఇంకా చేపడుతున్నారుకూడా. అయితే అవి ఏ మేరకు అమలుజరుపబడుతున్నాయి, అన్నది జాగ్రత్తగా ఆలోచించాల్సి ఉన్నది.

బియ్యం ఆహారం సరఫరా

కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి ఇతర రెవెన్యూ అధికారులు పట్టణంలో వివిధ ప్రజాసంఘాలనుండి విరాళాలు, బియ్యం సేకరించి నిరాశ్రయులుగా శిబిరాలలో ఉన్నవారికి బియ్యమో ఆహార పొట్లాలో సరఫరాచేయటాకి గణనీయమైన కృషి గావించారు.

నిన్న మధ్యాహ్నానికి 35 వేల ఆహార పొట్లాలు, 277 బస్తాల బియ్యం, ఒక బస్తా పాలపొడి. వెయ్యి లీటర్ల పాలు, 3 బస్తాల పప్పు, ఒక బస్తా చింతపండు, ఒక బస్తా ఉప్పు రెవిన్యూ అధికారులు పంచిపెట్టారు. 17 వ తేదీనుండి 24 వ తేదీవరకు వారం రోజులకు రోజూ 25 వేల మందికి యీ మొత్తం సరిపోతుందని యెవరూ అనలేరు.

అదీగాక, 17 వ తేదీనాడు హటాత్తుగా ముట్టడించిన ఈ తుపాను దెబ్బకు పేటలు మునిగి పోతుండగా. ఇళ్ళు కూలిపోతుండగా దిక్కుతోచక పేదప్రజానీకం కకావికలై పరుగు లెత్తారు.

వారు ఎవరికి అందిన నీడపట్టుకి వారు వెళ్ళారు. ఒక క్రమపద్ధంగా ఆ పేటలోని జనం ఒకే శిబిరానికి చేరటంగాని, చేరిన శిబిరంలో ఆ జనం అంతా అక్కడే వారం రోజులు ఉండటంగాని జరగలేదు.

దీనికి ప్రధాన కారణం శిబిరాలలో సామాన్యంగా జీవించటానికి అవసరమైన పరిస్థితులు లేక పోవటం, నీటి ఇబ్బంది; ఎక్కువ మంది జనం తొక్కిడి ఏర్పడి మరో చోటికి తరలి పోయారు.

ఎన్నో వందల కుటుంబాలు బంధువులు, స్నేహితులు, ముఖ పరిచయం ఉన్నవారి ఇళ్ళలో తలదాచుకోవటానికి వెళ్ళిన వారున్నారు.

"వీరంతా శిబిరాలలో ఉన్న వారుగా మా జాబితాలలో లేరు కాబట్టి వారు తుపాను బాధితులు కాదు" అని అధికారులనటం అసమంజసమౌతుంది. వారంతా రెక్కాడితేగాని డొక్కాడని పేద ప్రజానీకం. పనులు లేవు. పస్తులు ఉంటున్నారు.

కొన్ని పేటలలో కాంగ్రెస్ కౌన్సిలర్లు అమానుషవైఖరి వహించినట్లు కూడా తెలియవచ్చింది.

ఉదాహరణకు బాప్టిస్టుపాలెం స్కూలుకో అజిత్‌సింగ్‌నగర్ ప్రాంత ప్రజలు తలదాచుకోవటానికి వెడితే, ఆ స్కూలులో ఆ పేటలోని జనంతప్ప ఇతరులు ఉండటానికి వీలు లేదని ఆ వార్డు మహిళా కౌన్సిలర్ అడ్డంకులు చెప్పడం ఆ తరువాత రెవెన్యూ అధికారులు అన్నం పొట్లాలు, బియ్యం తెచ్చినప్పుడు కూడా ఆ పేటలోని నివాసితులైన వారికి మాత్రమే బియ్యం పంచాలనిచెప్పి మిగిలిన ప్రాంతాలనుండి వచ్చి ఆ శిబిరంలో తలదాచుకున్నవారిని పస్తుపెట్టినట్లు అక్కడ ఉన్నవారు విశాలాంధ్ర విలేకరికి చెప్పారు. ఈ ఘటన 21 వ తేదీన జరిగింది.

అలాగే ఎ. కె. టి. పి. స్కూలులో తల దాచుకున్న కొత్త అజిత్‌సింగ్‌నగర్ పేదప్రజానీకానికి వారు ఆ వార్డులో ఓటర్లు కానందున, వారికి అక్కడ ఆహారసరఫరా చేయకూడదని, తాను చెప్పినవారికి మాత్రమే బియ్యం ఇస్తే సరిపోతుందని అక్కడి కాంగ్రెస్ కౌన్సిలర్‌గారు బియ్యం తెచ్చిన రెవెన్యూ అధికారులను దబాయించి ఈ విధంగా చేశారని సిమెంట్ కంపెనీ కార్మికుడు శ్రీ ఎల్లమంద తెలియపరిచారు. ఈ ఘటన 20వ తేదీన జరిగింది. పైగా రెవెన్యూ అధికార్లను అడిగితే వారు తెచ్చిన 7 బస్తాల బియ్యంలోను 2 బస్తాలు మిగిలిఉండగాకూడా బియ్యం మరి లేవు అని చెప్పి వెళ్ళారని కూడా ఆయన తెలియపరిచారు. ఇట్టిఘటనలు చాలా శోచనీయమైనవి.

ఈ కొత్త అజిత్‌సింగ్‌నగర్‌లోని 400 పాకలు పూర్తిగా నాశనమైపోయాయి. వారు మున్నరోడ్‌వైపుకు పారిపోయి అక్కడ కాపురం పెట్టారు. సరే తరువాత కొందరు మున్సిపల్‌ఆఫీసు, మరికొందరు అరండల్ సత్రం చేరుకొన్నారు. కొందరు అమెరికన్ ఆస్పత్రికి చేరారు. కృష్ణలంక స్కూలుకు కొందరు, గాంధీనగర్ హిందూహైస్కూలుకు కొందరు వెళ్ళారు.

అరండల్‌సత్రంలో 150 మందికి, రెండు రోజులు మాత్రం సగంమందికి ఆహార పొట్లాలు, బియ్యం అందాయి.

మున్సిపల్ ఆఫీసులో వారికికూడా రెండు మూడు రోజులు అందాయి, 300 మందికి 50 పొట్లాలు మాత్రమే ఒక రోజు వచ్చాయి.

పూర్ణానందంపేటలో 23 న ఆహార పొట్లాలు బియ్యం ఇచ్చారు.

ఈ విధంగా వివిధ కారణాలచే కొద్ది రోజులు మాత్రం ఆహారం అంది పేద ప్రజలు ఎంతో అవస్థపడ్డారు.

రెవెన్యూ అధికార్లు చెప్పినదాని ప్రకారం అక్కడ శిబిరాలలో ఉంటున్న కుటుంబాలు కొద్దిమందే అయినా రేషన్ వచ్చే టప్పటికి ఒక్కసారికి రెట్లమంది వచ్చివేస్తున్నారని వారు అంటున్నారు. ఆమాట వాస్తవమేకావచ్చు, అయితే కొన్ని వార్డులలో వచ్చిన రేషన్‌ను కౌన్సిలర్లు దగ్గరుండి గట్టిగా ఉన్న ఇళ్ళల్లో ఉన్న కుటుంబాలకు కూడా పంపిన ఘటనలున్నాయి. మరి అలాటి సమయంలో కూడా ఇది సంభవమే.

వన్‌టౌన్‌లో అజిత్ సింగ్ నగర్, అయోధ్యనగర్, సిమెంట్ కంపెనీ, లేబర్ కాలనీ, రామచంద్రరావుపేట. కేదారేశ్వరీపేట, ఖుద్దూస్‌నగర్. కంసాలిపేట, ఆర్. టి. సి. లేబర్ కాలనీ తదితరాలెన్నో దెబ్బతిన్నాయి. టూ టౌన్‌లో కృష్ణలంక, భాస్కరరావుపేట, చుట్టుగుంట. సీతారామపురం. తదితర ప్రాంతాల పేదలు ఎంతగానో నష్టపోయారు.

నష్టపరిహారాలు ఆర్థిక సహాయం

వారికి సహాయక చర్యలు ఇంకా రెండు రోజులపాటు గావించాల్సి ఉంటుందని సహాయ కమిటీ అభిప్రాయపడ్డట్లు తెలియవచ్చింది. ఇప్పుడు కూలిపోయి, దెబ్బతిన్న గృహాలను తిరిగి నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయంచేసే సమస్య యింకా వున్నది.

పూర్తిగా కూలిన ఇళ్ళు. కొంతభాగం దెబ్బతిన్న ఇళ్ళు వేర్వేరుగా రెండు జాబితాలు తయారు చేయాల్సిందిగా రెవిన్యూ ఉద్యోగులకు సూచనలిచ్చారు. ప్రభుత్వం యింటికి వంద రూపాయలు చొప్పునసహాయం యివ్వ వచ్చునని తెలుస్తోంది. అయితే పూర్తిగా పడిపోయిన ఇళ్ళకు మాత్రం ఈ సహాయం చెయ్యాలని మాత్రమే ప్రభుత్వం ఉత్తర్వు.

ఏ ఇళ్ళు నష్టపడినా ఆ నష్టం కనీసం 400 వరకు వుంటుంది. గాబట్టి నష్టపడిన ప్రాంతాలలో అన్ని ఇళ్ళకు సహాయం ఇవ్వాలని సహాయ కమిటీ సభ్యులు కోరినట్లు తెలుస్తున్నది.

ఇది చాలా ప్రధానమైన విషయం, కొన్ని ఇళ్ళకు మాత్రమే ఆర్థిక సహాయం చేసేటట్లయితే ఇల్లు పూర్తిగా కూలినందున రెవిన్యూ ఉద్యోగులు సిఫార్సు చెయ్యాలిగాబట్టి అక్కడ అవినీతి కూడా ఏర్పడే అవకాశం ఉంటుంది.

మున్సిపాలిటీ: పరిశుభ్రత

విజయవాడ పట్టణం సాధారణంగానే ఎప్పుడూ మురికి వాడగా పేరు పొందింది. ఈవరదలతో మహాఘోరంగా తయారైంది. అయితే ఇటీవల వారంరోజులలో చేపట్టిన చర్యలతో పరిశుభ్రతస్థితి కొంచెం మెరుగు అయింది. ఈవిషయంలో మున్సిపల్ ఛైర్‌మన్ కనపర్చినశ్రద్ధ గావించినకృషి హర్షణీయం.

కొత్తగా 107 మందిని ఒక నెలపాటు తాత్కాలికంగా పారిశుద్ధ్యపనికై నియమించారు.

రు. 40 వేలు గ్రాంటు

రోడ్లు కాలువల మరమ్మత్తుకై వన్‌టౌన్‌లో రు. 20 వేలు, టూటౌన్‌లో రు. 20 వేలు ఖర్చుపెట్టాలని డిపార్టుమెంటల్‌గా యీ పనులు చేపట్టాలని నిర్ణయించారు. విజయవాడ రోడ్లన్నీ విపరీతమైన గోతులు ఏర్పడ్డాయి.

ఇప్పటికే ప్రజలనుండి విరాళాలమూలంగా 2½ లక్షల రూపాయలు వసూలైనట్లు తెలియవచ్చింది. ఇంకా వస్తున్నాయికూడా. ఈ ధనాన్నంతటినీ సద్వినియోగంగావించేందుకు జాగ్రత్తలు వహించాలి.

మున్సిపాలిటీ మంజూరు చేసిన 2 లక్షల వినియోగం విషయమై ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పడినట్లయితే ఆ పని సులభతరమౌతుంది.

నీరు తోడే పని

విజయవాడలో పల్లప్రాంతాలలో ఇళ్ళు ఇంకా నీటిలోనే ఉన్నాయి. విజయవాడ అగ్నిమాపక దళాలవారికిఉన్న నాలుగు నీరు తోడే ఇంజన్లలో మూడింటిని నీరుతోడేపనికి ఇచ్చారు. పెట్రోలుఖర్చు (రోజుకు ఇంజన్‌కు 50 లీటర్ల చొప్పున) మున్సిపాలిటీ భరిస్తున్నది. ఇప్పటికి భాస్కరరావుపేట. కస్తూరిబాయిపేట, భ్రమరాంబపురం చుట్టుగుంటలలో పని జరుగుతున్నది. ఎవరైనా ప్రైవేట్‌గా కూడా ఇంజన్లుతెచ్చి నీటిని తోడించవచ్చునని వాటికి కూడా మున్సిపాలిటీ పెట్రోలు ఖర్చు ఇవ్వటానికి సిద్ధపడిందనీ తెలుస్తున్నది. ఈ నీటిని తోడేపని సత్వరం ముగించాల్సి ఉంది. లేకుంటే అన్నాళ్ళు పేదప్రజానీకం సామాన్లు పెట్టుకోవటానికికూడా లేకుండా అవస్థపడాలి.

ఈ తుపానువల్ల నష్టపడిన అన్ని ప్రాంతాల నుంచి అన్ని ఇళ్ళకు నష్టపరిహారాన్ని చెల్లించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు, ప్రజా నాయకులు అభిప్రాయపడుతున్నారు. స్థానికంగా కమ్యూనిస్టు పార్టీ కూడా అదే అభిప్రాయాన్ని కల్గిఉంది.

అయితే ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఎంత సహాయం చేసేదీ తెలియలేదు.

శ్రీ వి. బి. రాజు తాను హైదరాబాదు వెళ్ళిన అనంతరం చర్చించి నిర్ణయిస్తామని అన్నట్లు తెలుస్తున్నది.

అదీగాక దెబ్బతిన్న ప్రాంతాల అన్ని ఇళ్ళకూ నష్టపరిహారం ఇవ్వటానికి జి. ఓ. కూడా అడ్డం కలిగిస్తుందని కలెక్టర్ అన్నట్లు తెలుస్తోంది.

కృష్ణాజిల్లా ఇందుపల్లి గ్రామంలో జలమయమయిన 500 ఎకరాలు

తుపానుబాధితులసహాయార్థం చౌక డిపోల అవశ్యకత

జిల్లా రెవిన్యూ అధికారులకు విజయవాడ కమ్యూనిస్టు సమితి మెమొరాండం:

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 25

ఇటీవలి తుపాను బీభత్సం అనంతరం బియ్యం ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయిన దృష్ట్యా వెంటనే చౌకధరల డిపోలు తెరిపించి కిలో 82 పైసలకు బియ్యం అమ్మించాలని విజయవాడ కమ్యూనిస్టు సమితి డిమాండ్ చేసింది.

ఈ వారంలో అక్కడ బియ్యం ధర 120 పైసలవరకు పెరిగిపోయిందనీ, ఇంతకు పూర్వం కంట్రోలు ధరకు (82 పైసలు) బియ్యం అమ్మించాలనీ పట్టణ కమ్యూనిస్టు సమితి తన మెమొరాండంలో కోరింది.

నిన్న సాయంత్రం పౌర సరఫరాల కమిషనర్, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లను పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తలసాని వెంకటరత్నం నాయకత్వాన ప్రతినిధి వర్గం కలుసుకొని మెమొరాండం సమర్పించారు.

ఈ తుపాను వల్ల నష్టపోయిన ప్రజల రక్షణకు వారికి పునరావాసం కల్గచేసేందుకు అవసరమైన ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ప్రభుత్వానికి ఆ మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

వరి పంట విపరీతంగా దెబ్బ తిన్నందువల్ల ధరలు ఇంకా పెరిగిపోయే అవకాశం ఉందనీ తక్షణం చవక ధరల డిపోలు తెరవకపోతే ధరల పెరుగుదలను అరికట్టటం కష్టమౌతుందనీ ఈ ధరలు ఇంకా పెరిగిపోవచ్చునీ మెమొరాండంలో ఆందోళన వ్యక్తపరిచాయి.

ప్రస్తుతం భారత ఆహార సంస్థవద్దనున్న నిల్వలనుండి సరఫరాలు గావించాలనీ తరువాతకాలంలో ప్రొక్యూర్‌మెంటు కూడా అవసరం కావచ్చునని మెమోరాండం పేర్కొంది.

కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం

[1 వ పేజీతరువాయి]

విపరీతమైన జాగుచేస్తోంది. ఈ సమస్యలో యిమిడివున్న అనేక అంశాలకు పరిష్కార మార్గాలను కనుగొనేందుకుగాను రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చెయ్యవలసిన అవసరాన్ని ప్రధాన మంత్రి యీ నాటి వరకు ఆమోదించలేదు. ఈ అనిశ్చిత స్థితి భద్రతా రహిత ప్రభావానికే ప్రోది చేస్తోంది.

ఈ పరిస్థితిని డాక్టరు మర్రి చెన్నారెడ్డి, శ్రీ కె. ఆర్. అమోస్‌వంటి వేర్పాటు నాయకులు వినియోగించుకుని, ఆస్తి, ప్రాణాలకు భంగకరమైన హింసాచర్యలకు పూనుకుంటామని బెదరిస్తున్నారు.

ప్రస్తుత పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించి, వాటినుండి సరియైన గుణపాఠాన్ని గ్రహించవలసిందిగా వివేకవ[illegible]లకు, కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేస్తోంది. తెలంగాణా సమస్యా పరిష్కారానికి భారత ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి. ముఖ్యమంత్రి గద్దె దిగాలి. సమస్యను పరిష్కరించి, ప్రజలను కాపాడగలిగిన నేర్పుగాని, శక్తిగాని ఆయనకు పూజ్యం.

డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ అమోస్‌ల జగడమారి ధోరణిపట్ల ప్రజలు కనుగలిగి వర్తించాలి. ఈ వేర్పాటు నాయకులు తమ దుష్టపన్నాగాలను నెరవేర్చుకోకుండా నిరోధించాలి. విజ్ఞులు, వివేకవంతులైన వారందరూ, వేర్పాటునాయకుల దుష్టపథకాలను గట్టిగా ప్రతిఘటించటానికి నడుములు బిగించిననాడే యిది సార్థకమవుతుంది. తెలంగాణా ప్రజలు హింసా జ్వాలలను ఆర్పటానికి సంసిద్ధులుకావాలి. తెలంగాణా ప్రాంతంలో నివసిస్తున్న ఆంధ్ర ప్రాంతీయులను కాపాడటానికి పూనుకోవాలి. ఆంధ్ర ప్రాంత ప్రజలు యీ రెచ్చగొట్టే చర్యలను ప్రతిఘటించాలి. తమ తమ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణా ప్రాంతీయులను రక్షించాలి.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయులిద్దరూ జ్ఞాతివైర దావానలం నుండి బయట పడాలి. ఈ సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగాను, ఉద్యోగాల విషయంలోనేమి, అదనపు ఆదాయాన్ని వెచ్చించే విషయంలోనేమి, సత్వరాభివృద్ధి సాధన విషయంలోనేమి తెలంగాణా ప్రజలకు అన్యాయం జరగకుండా హామీలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యాలి.



ఇందుపల్లె హైస్కూల్లోతలదాచుకోటానికి వస్తున్న వరద బాధితులు

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభకు తుది సన్నాహాలు

[మా మాస్కో విలేకరి]

మాస్కో, మే 25

కమ్యూనిస్టు, వర్కర్ల పార్టీల అంతర్జాతీయ మహాసభాసన్నాహ సంఘపు తుదిసమావేశం మాస్కోలో ప్రారంభమైంది. మహాసభలో పాల్గొనేందుకుగాను ఇప్పటికే మాస్కోకు చేరిన 82 దేశాల ప్రతినిధులు యీ సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. సన్నాహక కార్యకలాపాల్లో పాల్గొనదలచుకున్న ఏపార్టీ అయినా పాల్గొనవచ్చు. సన్నాహక సంఘ సభ్యత్వసంఖ్యకు పరిమితి ఏమీలేదు. సుమారు 70 పార్టీలు యిప్పటికేసమిష్టిగావిశేషమైనకృషి జరిపాయి. ఈసన్నాహక కృషి సైతం సమైక్యతా సాధన మార్గంలో ఒక ముందడుగే.

శిఖరాగ్ర సమావేశానికి సమర్పించేందుకు గాను "ప్రస్తుత దశలో జరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో బాధ్యతలు కమ్యూనిస్టు, వర్కర్ల పార్టీల, సామ్రాజ్య వ్యతిరేకపార్టీలన్నిటి ఐక్యత" అనే అంశంపై 18 పార్టీల ప్రతినిధులచే తయారు చెయ్యబడి ప్రధాన సిద్ధాంత పత్రానికి అత్యధికసంఖ్యాక పార్టీల అంగీకారం లభించింది. కమ్యూనిస్టు ఉద్యమ సమైక్యతా సాధనలో యీ పత్రం ప్రాతిపదికగా ఉపయోగపడుతుందని తలచబడుతోంది. ఈ పత్రం ప్రతులు ఇతరపార్టీలన్నింటికి పంపబడ్డాయి. ఆ పత్రానికి ఇతర పార్టీలు సూచించిన సవరణలపై ప్రస్తుత సమావేశంలో చర్చలు జరుగుతున్నాయి.

గత రెండు మాసాల కాలంలో పలు సోదర పార్టీలు కేంద్ర కమిటీ సమావేశాలను మహాసభలను జరిపాయి. పలు ద్విపక్ష సమావేశాలు, సంభాషణలుకూడ జరిగాయి. రెండు సామాజిక విధానాలమధ్య వర్గపోరాటంఉధృతమౌతున్న ప్రస్తుతదశలో ఉమ్మడి శత్రువైన సామ్రాజ్యవాదంపైపోరాటాన్ని కేంద్రీకరింపచెయ్యటమన్నదే ఆయా పార్టీలు జరిపిన చర్చల, చేసిన తీర్మానాల ఏకైక లక్ష్యంగా ఉంది. సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తులన్నింటి యొక్క, జాతీయ విమోచనోద్యమాలయొక్క వామపక్ష సంఘాలయొక్క సమైక్యతాసాధనే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట ప్రధాన కర్తవ్యం.

ప్రపంచ పరివ్యాపితమైన యీమహోద్యమంలో మార్క్సిస్టు లెనినిస్టు పార్టీలు వహించవలసిన గురుతర బాధ్యతలను గురించి మహాసభలో చర్చలు జరపవలసి వుంది. పరిస్థితుల వైవిధ్యం మూలంగా ఒక్కొక్కమారు ఆయా దేశాల దృక్పథాల్లో వైవిధ్యంఏర్పడవచ్చు. అంత మాత్రాన యీ వైవిధ్యం ఘర్షణకు దారితీయ్యవలసినవసరంలేదు. అయితేభిన్నాభిప్రాయాలేర్పడవని అనుకోరాదు. వివిధ పార్టీల మధ్యనేడున్నవిభేదాలను నిత్యానికి ముద్రవెయ్యటం కాక, వాటిని అధిగమించటానికి మార్గాలు వెతకటమే కమ్యూనిస్టుఉద్యమబాధ్యత. ఉద్యమాన్నిఏకసూత్రంపై కలిపి ఉంచే శక్తులే, ఉద్యమ విచ్ఛిన్న శక్తులకన్న బలంగా ఉన్నాయి, అవి విజయం సాధించి తీరాలి. కమ్యూనిస్టు ఉద్యమం నేడెదుర్కొంటున్న చిక్కులుతాత్కాలికమైనవి మాత్రమేనని కమ్యూనిస్టు పార్టీలు భావిస్తున్నాయి.

కమ్యూనిస్టు శాంతి, విముక్తి, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు సోవియట్ యూనియన్ శ్రీరామరక్ష అని హంగేరియన్ పార్టీ పత్రం పేర్కొంది.

మావో ముఠా అనుసరిస్తున్న మార్క్సిస్టు వ్యతిరేక, దుస్సాహసిక విధానాన్ని బట్టబయలు చెయ్యటమే ఈనాడు ప్రతి కమ్యూనిస్టుయొక్క, చిత్తశుద్ధిగల ప్రతి విప్లవవాదియొక్క, ప్రజాస్వామ్యవాదియొక్క ప్రథమ ప్రధాన కర్తవ్యమై యుండాలని 'న్యూ టైమ్స్' వ్రాసింది. మార్క్సిజం, లెనినిజం, శ్రామిక అంతర్జాతీయతలకు అంటిపెట్టుకుని ఉండటమే విజయానికి రాచబాట.

వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి

మురార్జీదేశాయి విజ్ఞప్తి

బొంబాయి, మే 24

సంపన్నవంతమయిన వ్యవసాయరంగాన్ని నిర్మించటంలో, అభివృద్ధిచెందుతున్న జాతీయ వ్యవసాయాధార పరిశ్రమలు, ప్రభుత్వానికి చేదోడువాదోడు కావాలని. డిప్యూటీ ప్రధాని మురార్జీదేశాయి నేడు విజ్ఞప్తి చేశారు.

"పారిశ్రామికాభివృద్ధిని త్వరితం చేసే" విషయమై అఖిలభారత ఉత్పత్తిదార్ల సంఘం న్యూఢిల్లీ ఆర్థిక పరిశోధనా కేంద్రం కలసి ఏర్పాటు చేసిన గోష్ఠిలో మురార్జీ ప్రసంగిస్తూ దేశ పారిశ్రామికాభివృద్ధిలో వ్యవసాయాధార పరిశ్రమలకు ప్రముఖపాత్ర వున్నదని అన్నారు.

ఈ గోష్ఠిలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆర్థిక వేత్తలు, ప్రభుత్వ రిజర్వుబ్యాంక్ అధికారులు పాల్గొంటున్నారు.

సంపన్నవంతమయిన వ్యవసాయరంగం లేనిదే, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందజాలదని మురార్జీ అన్నారు.

తెలంగాణావాదుల నచ్చజెప్పే ఉద్యమం

శ్రీధర్ రెడ్డి నాయకత్వాన

హైదరాబాద్, మే 25

మే 28 తరువాత తెలంగాణా ప్రజాసమితి "నచ్చజెప్పే ఉద్యమాన్ని" ప్రారంభిస్తుందని ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ శ్రీధర్‌రెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు.

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకించేనాయకులను,ప్రజలనుసమితినాయకులు సభ్యులు, కార్యకర్తలు ప్రతినిధి బృందాలు గాను, విడివిడిగాను కలుసుకొని తెలంగాణా ప్రజల సంక్షేమానికి, తెలంగాణారాష్ట్రఅవసరాన్ని గురించి వారికి నచ్చజెప్పడానికి, వారి అభిప్రాయాన్ని మార్చడానికి కృషిచేస్తారని ఆయన చెప్పారు.

చెన్నారెడ్డి ప్రత్యక్షంగా రంగంలో ప్రవేశించడంతో ప్రజాసమితి రెండు గా బద్దలవడమేగాక ఆందోళనోద్యమం కూడా రెండు భిన్న రూపాలు ధరించింది.

ఆందోళనలో భిన్నరూపాలు

చెన్నారెడ్డి నాయకత్వానగల ప్రజా సమితి రక్తపాతాన్ని, విచ్ఛిన్నాన్ని ప్రబోధిస్తుంటగా శ్రీధర్ రెడ్డి నాయకత్వానగల ప్రజా సమితి నచ్చజెప్పే ఉద్యమాన్ని ప్రారంభించ తలపెట్టింది.

తుపాను బీభత్సంతో ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనికేషన్‌లను "ప్రకృతి మాత" స్తంభింపజేసిందని మల్లిఖార్జున్ వ్యాఖ్యానిస్తుండగా శ్రీధర్ రెడ్డి తన సానుభూతిని వ్యక్తంచేశారు. తను విరాళాలు వసూలు చేసి ఆంధ్ర ప్రాంతంలోని తుపాను బాధితులకు పంపుతానని శ్రీధర్ రెడ్డి చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు మాత్రమే ఏకైక పరిష్కారమని నమ్మిన నాయకులూ ప్రజా సమితికి, పదవీ వ్యామోహం, రాజకీయ నాయకత్వ కాంక్ష లేదని భావించారు. అయితే చెన్నారెడ్డి తాను ప్రజా సమితి నాయకత్వాన్ని స్వీకరించానని ప్రకటించు కోవటంతో ప్రజా సమితిలోని అనేక మంది కార్యకర్తలు, అగ్రనాయకులు సమితి నుండి బయటకు వస్తున్నారు. వారు శ్రీధర్ రెడ్డిని తమ నిజమైన ప్రతినిధిగా ఆహ్వానించుచూ ఆయన నాయకత్వానగల ప్రజా సమితే నిజమైన సంస్థగా భావిస్తున్నారు.

శ్రీధర్ రెడ్డి చిత్తశుద్ధిగల వ్యక్తి అని భావించిన అనేకమంది వ్యక్తులేగాక ప్రజా సమితి శాఖలు కూడా చెన్నారెడ్డి నాయకత్వాన గల ప్రజాసమితితో [illegible] తాము సంబంధాలు త్రెంచు కుంటున్నవి.

1971 నాటికి భారత్ జనాభా 56 కోట్ల 30 లక్షలు

న్యూఢిల్లీ, మే 25

గత పది సంవత్సరాలలో కుటుంబనియంత్రణ పద్ధతులద్వారా 150 లక్షల జననాలను అరికట్టగలిగినట్లు కేంద్ర కుటుంబ నియంత్రణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ చంద్రశేఖర్ నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో తెలియచేశారు.

భారతదేశ జనాభా 1971 నాటికి 56 కోట్ల 30 లక్షలకు పెరగగలదన్నారు.

4వ పథకంలో కుటుంబ నియంత్రణా పథకాలకు రు. 300 కోట్లు కేటాయించటం జరిగిందన్నారు. అనేక కొత్త పథకాలను చేపట్టటం జరుగుతుందని అన్నారు.

దేశంలోని ముఖ్యమైన 50 ఆస్పత్రులలో అవసరపు సౌకర్యాలను కల్పించే నిమిత్తం రు. 275 లక్షలను కేటాయించటం జరిగిందన్నారు.

గురువారం ఇజ్రాయిల్ మిరాజ్ విమానాన్ని ఈజిప్టు దళాలు కూల్చినట్లు వెలువడ్డ వార్తలు యదార్థంకాదని టెల్అవీవ్ ప్రకటించింది.

కాథలిక్‌లచే రు. 32 వేలు విరాళం

బెంగుళూరు, మే 24

ఆంధ్రప్రదేశ్‌లోని వరద బాధితుల సహాయార్థం కాథలిక్కుల అఖిల భారత సదస్సులో వివిధ సంస్థల తరపున 32 వేల రూపాయల విరాళాలను ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో తుపాను ఫలితంగా జరిగిన ధన, ప్రాణ నష్టాలకు కాథలిక్కుల సదస్సు సానుభూతిని తెలియజేసింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక సందేశం పంపుతూ ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలలో తుపాన్ బీభత్సంవల్ల కలిగిన ధన, ప్రాణనష్టానికి తామెంతో విచారిస్తున్నామని తెలియజేశారు. తుపానువల్ల నష్టపడిన కుటుంబాలకు తమసానుభూతిని తెలియజేయవలసిందిగా కోరారు.

సహాయ కార్యక్రమాల నిమిత్తం సమావేశం అధ్యక్షుడు కార్డినల్ వెలేరియన్ గ్రేసియస్ వివిధసంస్థల తరపున విరాళాలను ప్రకటించారు.

కాథలిక్ అధారిటీస్ ఆఫ్ ఇండియా తరపున రు 15 వేలు. అపోస్టోలిక్ నన్‌సియేచర్ న్యూఢిల్లీ తరపున రు.15 వేలు. మత ప్రవక్తల సమావేశంతరపున వేయి రూపాయలు విరాళాలను ప్రకటించారు. కలకత్తా ఆర్చి బిషప్ వేయిరూపాయలు విరాళాన్ని యిచ్చారు.

ప్రభుత్వ పరిశ్రమలలో పి. ఎఫ్. నిబంధనలు

అమలు పరచని స్థితి

న్యూఢిల్లీ, మే 24

ఉత్తరమండలంలోని దాదాపు 489 ప్రభుత్వరంగ పరిశ్రమలు ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు చట్టం నిబంధనలను అమలు పరచటం లేదు.

ప్రభుత్వరంగ పరిశ్రమలలో ప్రావిడెంటు ఫండు చట్టాన్ని అమలుపరచకపోవటంపై విమర్శలు వస్తున్నవని ఉత్తర మండలం కార్మిక మంత్రుల సభలో కేంద్ర కార్మికమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ అన్నారు.

తీవ్రమైన విమర్శ వస్తున్న దృష్ట్యా ప్రావిడెంటుఫండు చట్టాన్ని ఆయా పరిశ్రమలు అమలుపరచాలని సమావేశంలో నిశ్చయించారు. జూన్ 30 లోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిందిగా ప్రావిడెంటుఫండు చట్టం కేంద్ర సంఘం ట్రస్టీలను కోరటం జరిగింది.

పరిపాలనా ఖర్చులను తగ్గించే నిమిత్తం. ఉద్యోగుల ప్రావిడెంటుఫండు పథకాన్ని. ఉద్యోగుల జీవిత భీమాపథకాన్ని విలీనం చేయడానికి ఒక పథకాన్ని పరిశీలిస్తున్నారు.

ఔషధాలను మార్కెట్టు ధరలకంటే 4 రెట్లు అధికంగా అమ్ముతున్నట్టు ఫిర్యాదులు అందాయని కార్మిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ భగవత్‌ఝా ఆజాద్ తెలియజేశారు. జబ్బుపడ్డప్పుడు యిచ్చే సౌకర్యాలను ఉద్యోగులు దుర్వినియోగం చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని, ఈ చర్యలను అరికట్టాలని అన్నారు.

టెలి కమ్యూనికేషన్ సౌకర్యాల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మే 24

మద్రాసు, విజయవాడ మధ్యన ఉన్న టెలికమ్యూనికేషన్ మార్గాలకు మే 21వ తేదీ నాటికి తాత్కాలిక ప్రాతిపదికపై పునరుద్ధరించడం జరిగిందని నేడిక్కడ అధికార ప్రకటన ఒకటి వెలువడింది.

అనేకచోట్ల రోడ్లపై గండ్లు పడినప్పటికీ వాతావరణం సరిగాలేక, వరదనీరు ఉన్నప్పటికీ పునరుద్ధరణ కార్యక్రమం సకాలంగా జరిగిందని తెలిపారు.

తుపాను, భారీ వర్షాల మూలంగా ట్రంకు రోడ్డు పొడవునా విజయవాడ. ఒంగోలు మధ్య వరదలు సంభవించిన ఫలితంగా టెలికమ్యూనికేషన్ మార్గాలుధ్వంసమయ్యాయి.

విజయవాడ-మద్రాసుల మధ్య మార్గాలను పునరుద్ధరించడంతో పాటు, విజయవాడ - సికింద్రాబాదు మధ్య టెలికమ్యూనికేషన్ సౌకర్యాలను మద్రాసు మీదుగా ఏర్పాటుచేశారు.

విజయవాడ విశాఖపట్టణం మధ్యన ట్రంకు మార్గాలు మే 17 వ తేదీ రాత్రి చెడిపోయినప్పటికీ మరుసటిరోజుకే పునరుద్ధరించబడ్డాయి.

విజయవాడలో 4300 టెలిఫోన్లకుగాను 1300 చెడిపోయాయి. భూగర్భంలో ప్రాథమికంగావున్న 800 జతల కేబుళ్ళకు మే21న చిల్లులు పడ్డాయి. టెలిఫోను స్తంభాలు పడటం, తీగెలపైన చెట్లుపడటం, టెలిఫోను తీగెలపైన విద్యుత్ తీగెలు పడటంమూలంగా 700 టెలిఫోన్లు పనిచేయలేదు.

చిత్ర ప్రదర్శన ద్వారా తుపాను బాధితుల సహాయనిధి

నవయుగ ఫిలిమ్స్ సూచన

విజయవాడ, మే 24

గుంటూరు, విజయవాడ, భీమవరంలలో చిత్రాలను ప్రదర్శించటంద్వారా తుపాను బాధితుల సహాయ నిధి సేకరించాలని నవయుగ ఫిలిమ్స్ సంస్థ నిర్ణయించింది.

ఇంకా యితర పట్టణాలలో కూడ చిత్రాలను ప్రదర్శించటంద్వారా సహాయ నిధిని సేకరించేందుకు నవయుగ ఫిలిమ్స్ సంస్థ ఒక పథకాన్ని రూపొందించింది.

లక్ష్మీటాకీస్ (విజయవాడ), లక్ష్మీపిక్చర్ ప్యాలస్ (గుంటూరు), వెంకటేశ్వర టాకీస్ (భీమవరం)ల సహకారంతో ఈ పథకాన్ని రూపొందించారు. ఈ పథకం వలన కనీసం 25,000 రూపాయలు సేకరించవచ్చునని భావిస్తున్నారు.

ఈ పథకం ప్రకారం రోజు ఒక మంచి చిత్రాన్ని మూడుసార్లు ప్రదర్శిస్తారు.

ఈ కార్యక్రమం అమలుకు వినోదపు పన్ను మినహాయింపుకుఅధికారులను కోరటం మొదలయిన చర్యలు తీసుకోవాలి.

గతంలో ఒరిస్సా తుపాన్, దేశరక్షణ, అగ్నిప్రమాదం సందర్భాలలో యిటువంటి పథకంద్వారా నిధులను సేకరించటంజరిగింది.

కమ్యూనిస్టు దేశాలకు ఎగుమతి చేసే సరుకులపైగల ఆంక్షలను పునఃపరిశీలించాలనే అమెరికా ప్రతిపాదనను జపాన్ వ్యతిరేకించింది.

కేంద్ర సాయానికై రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తి

రివెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 24

ఇటీవలసంభవించిన ఘోరతుపానుమూలంగాజరిగిన నష్టాలను పూడ్చేందుకు, అవసరమైన చర్యలు చేపట్టేందుకు కేంద్రం సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని రాష్ట్రరెవిన్యూ మంత్రిశ్రీ వి. బి. రాజు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

ఈ తుపాను వర్షంమూలంగా గుంటూరు జిల్లాలో మూడవ వంతు మంది ప్రజలు నష్టం పొందారనీ కృష్ణా జిల్లాలో పల్లం పొలాల్లో 3 వ వంతు దెబ్బతిందనీ ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయగల్గిన ప్రయత్నమంతా చేస్తుందని తెలిపారు.

రెండు నెలల్లో వర్షాకాలం ఆసన్నమౌతున్న ఈ సమయంలో కృష్ణాగుంటూరు జిల్లాల రైతులు, ప్రజలు సన్నద్ధమయేందుకు అవసరమైన సహాయాన్ని చేసేందుకు కేంద్రం పెద్ద సహాయం గావించాలని రాష్ట్రం కోరినట్లు మంత్రి తెలిపారు. అయితే కేంద్రాన్ని ఎంత వరకు సహాయం కోరిందీ కేంద్రం సమాధానం ఏమీ చెప్పిందీ మంత్రి వివరించలేదు.

తుపాను బాధితుల సహాయ కార్యక్రమాల నిమిత్తం అవసరమైనంత ధనాన్ని వాడుకోవడానికి కలెక్టర్లకు అధికారాలు ఇచ్చామనీ, మంత్రి అన్నారు. చౌక దుకాణాలు తెరవాలనీ, వైద్యబృందాలను తుపాను బాధిత ప్రాంతాలకు పంపాలనీ, పొలాలకు నీటిసరఫరా గావించే కాలువలను బాగుచేసే పనులకు ప్రాధాన్యత నివ్వాల్సిందని ప్రస్తుతం ఉన్ననీరంతా ఇంకిపోయేంత వరకూ కాలువలకు నీరు వదలకుండా ఉంచాలని కలెక్టర్లకు సూచనలు ఇచ్చామనిమంత్రి చెప్పారు.

శాసన సభ్యులు జిల్లా పరిషత్ అధ్యక్షులు, జిల్లా అధికారులు తమకు తెలియపర్చిన సమాచారం, 10 గంటలపాటు తను గావించిన పర్యటనలో చూసిన విషయాలను అనుసరించి పత్రికల వారికి తెలిపారు.

ఇలాంటి అనుభవం ఇంతకుముందెక్కడా జరగలేదనీ, బోట్లు తదితర వసతుల అవసరమైన రక్షణ ఏర్పాట్లను చేయడం అందువల్లనే సాధ్యపడలేదని ఆయన అన్నారు.

ఈ తుపానువల్ల పేద ప్రజానీకం ప్రధానంగా పొలం పనులకై ఆ ప్రాంతానికి వచ్చిన వ్యవసాయ కార్మికులు హెచ్చుగా ప్రాణనష్టం పొందారని చెప్పారు. బంజారాలు, లంబాడీలు వంటివారికి హెచ్చుసంఖ్యలో పశునష్టం జరిగిందన్నారు.

అత్యవసర ఉన్నతాధికార యంత్రాంగం

[illegible] కార్యక్రమాలు చేపట్టేందుకు అత్యవసర ఉన్నతాధికార 'యంత్రాంగం ఏర్పరచదలచామని రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ అధికారి ఒకరిని నియమిస్తామనీ ఈ విషయం రేపువర్కించి నిర్ణయిస్తారని మంత్రి అన్నారు.

ఈ అధికారి ఏ విషయంపైనైనా వెంటనే ఒక నిర్ణయం తీసుకోవటానికి అధికారం కలిగివుంటారని రాష్ట్ర ప్రభుత్వంనుండి అనుమతిని పొందనక్కర లేకుండానే అమలు జరపవచ్చని మంత్రి చెప్పారు.

గుంటూరుజిల్లాలో ఒంగోలు, బాపట్ల తాలూకాలలో విశేష జననష్టం, గుంటూరు తాలూకా కొంత భాగంలో విశేష జంతు నష్టం, రేపల్లె, తెనాలి తాలూకాలలో విశేష పంట నష్టం జరిగాయన్నారు.

శ్రీ వి. బి. రాజు కృష్ణా, గుంటూరు జిల్లాలలో పర్యటనను ముగించుకుని నేటి రాత్రి హైదరాబాదు వెళ్ళిపోయారు.

ధాన్యం ధర 30 నుండి 46 రూపాయిలు

రాష్ట్ర ప్రతిపాదనకు మిల్లర్ల ఆమోదం

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, మే 24

రైతులవద్దనున్న ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లను ప్రోత్సహించేందుకుగాను మొత్తం రాష్ట్రాన్ని నాలుగు జోనులుగా విభజించి మిల్లర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్గించేందుకు నిర్ణయించారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటును మిల్లర్లు ఆమోదించారు.

75 కిలోల ధాన్యం బస్తాకు 30 రూపాయల నుండి 46 రూపాయలవరకు నిర్ణయించారు.

రాష్ట్రంలో నెల్లూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, నిజామాబాద్ జిల్లా, విశాఖపట్టణం నగరాలు మినహా రాష్ట్రాన్ని ఒకే ఆహార మండలంగా ప్రకటించడం జరిగింది. ఈ మండలాల్లో ఆహారధాన్యాలు స్వేచ్ఛా వాణిజ్యానికి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది.

అయితే ఈ ఏర్పాటు 1969 సెప్టెంబరు నెల 30 వ తేదీ వరకు మాత్రమే అమలులో ఉంటుంది.

రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు ఈ విషయమై కృష్ణాజిల్లా రైస్‌మిల్లర్లతో చర్చలు జరిపారు. ఒకవేళ ప్రభుత్వం నిర్ణయించిన రేటు ధాన్యం ఉత్పత్తిదార్లకు మిల్లర్ల నుండి లభించకపోతే భారత ఆహార సంస్థకు కూడ అమ్మి ప్రభుత్వం నిర్ణయించిన రేటును పొందవచ్చు.

అందుకుగాను కొనుగోలుదారుగా భారత ఆహారసంస్థ మార్కెట్‌లోనికి ప్రవేశించబోతున్నది.

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ రైస్‌మిల్లర్లతో చర్చలు జరిపారు.

గుంటూరుజిల్లా గ్రామాలకు బోట్లు చేరిక

హైదరాబాద్, మే 24

గత కొన్ని రోజులుగా వరద నీరుతో చుట్టివేయబడివున్న బాపట్ల రేపల్లె తాలూకాలలోని 24 గ్రామాలకు ఇప్పుడు వెళ్ళే అవకాశాలు ఏర్పడ్డాయి.

సైనిక శాఖ పంపిన ప్రత్యేక బోట్లు, నాటు పడవల ద్వారా ఈ గ్రామాలకు చేరుకోవటం జరిగిందని జిల్లాఅధికారులు సహాయ కార్యక్రమాలు చేపట్టారని ఇక్కడికి సమాచారం అందింది.

ఈ గ్రామాలకు చేరుకునే అవకాశాలు ఏర్పడినందువల్ల విమానాల ద్వారా ఆహార పొట్లాలను జారవిడిచే ఏర్పాట్లను రేపటినుండి విరమించుకుంటామని నేటిరాత్రి ఇక్కడ అధికార ప్రతినిధి అన్నారు.

నేడు చివరిరోజున విమానం ద్వారా ఈ గ్రామాల్లో నాలుగువేల ఆహారపొట్లాలు జారవిడిచారు.

సూర్యలంక చుట్టూ జలప్రళయం

బెంగుళూరు, మే 24

సముద్రతీరానికి సమీపంలో గల సూర్యలంక అనే గ్రామం చుట్టూ జలప్రళయంగా వున్నదని విమానం ద్వారా వరదప్రాంతాల్లో పర్యటించి తిరిగివచ్చిన అధికారి నేడు యిక్కడ చెప్పారు.

బాధితుల రక్షణార్థం లక్నో, ఛండీఘర్‌ల నుండి వచ్చిన విమానాల ద్వారా విస్తృత ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టబడ్డాయి.

తుపాన్ బాధితులకు శ్రీ సంజీవయ్య సానుభూతి

న్యూఢిల్లీ, మే 24

ఆంధ్రప్రదేశ్‌లోని వరద బాధితులకు వీలైనంత సహాయం చేయవలసిందిగా, కేంద్రప్రభుత్వాన్ని, సాంఘిక సంస్థలను, మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య కోరారు.

ఇటీవల సంభవించిన తుపాను వల్ల ఆంధ్ర ప్రదేశ్ లోని కోస్తా జిల్లాలకు తీవ్రమైన నష్టం సంభవించిందని, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన అన్నారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయమన్నారు.

కోస్తా జిల్లాలో ప్రజా జీవితం స్తంభించిపోయిందన్నారు. అనేక వేల మంది నిరాశ్రయులయారని అన్నారు. తుపాను వల్ల దెబ్బతిన్న కుటుంబాలకు ఆయన తన సానుభూతిని తెలియజేశారు. ఈపరిస్థితిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

ప్రధానితో శ్రీ సంజీవరెడ్డి భేటీ

న్యూఢిల్లీ, మే 24

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో లోక్‌సభ స్పీకర్ శ్రీ యన్. సంజీవరెడ్డి నేడిక్కడ 45 నిముషాలపాటు చర్చలు జరిపారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల నాయకుల చర్చలు

ఐక్యకార్యాచరణపై

కలకత్తా, మే 24

నేడిక్కడ కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీ అగ్రనాయకులు సమావేశమైగంటపాటు ఐక్యకార్యాచరణ, ఐక్య సంఘటనకు సంబంధించిన పలు సమస్యలపై ప్రాథమికచర్చలు జరిపారు.

భారత కమ్యూనిస్టుపార్టీ తరఫున పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు, కార్యదర్శి వర్గసభ్యులు శ్రీయుతులు భూపేష్ గుప్తా, యన్. కె. కృష్ణన్, మార్క్సిస్టుపార్టీ తరఫున పార్టీప్రధానకార్యదర్శి శ్రీ పి. సుందరయ్య, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీయుతులు యం. బసవపున్నయ్య, పి. రామమూర్తి ఈ చర్చలలో పాల్గొన్నారు.

వచ్చే రెండు రోజులలోనూ వరుసగా వీరి మధ్య చర్చలు జరుగుతాయి.

1964 లో మార్క్సిస్టుపార్టీ ఏర్పడిన అనంతరం ఉభయపార్టీల నాయకుల సమావేశమవడం ఇదే ప్రథమం.

నక్సల్‌బరి నాయకులు శ్రీ పాత్రో ప్రభృతుల అరెస్టు

విశాఖపట్నం, మే 24

ఒరిస్సా నక్సల్‌బరీ వాదుల నాయకుడు శ్రీ టి. యన్. పాత్రోను ఆంధ్ర నక్సల్‌బరీవాదుల నాయకులు శ్రీయుతులు పాలి పురుషోత్తం, యం. వెంకట్రామయ్య, నాగేశ్వరరావు, రామకృష్ణ, ప్రసాదులను విశాఖపట్టణం పరిసరాలలోని పద్దిపాలెంవద్ద నేడు పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ పాత్రో పర్లాకిమిడి (ఒరిస్సా)లోని మహారాజా కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేశారు. నక్సల్‌బరి వాదుల అగ్ర నాయకునిగా వ్యవహరించే ఆయన విశాఖపట్టణం జిల్లాకు వచ్చారని పోలీసులు తెలుపుతున్నారు.

67 రోజులకు చేరిన మనియార్డరు

బొంబాయి, మే 24

బొంబాయినుండి పంపిన ఒక మనియార్డరు డెహరాడూన్‌లో పొందవలసినతనికి 67 రోజులకు చేరింది.

పొందవలసిన వ్యక్తికి డబ్బు ముట్టనందువల్ల మనియార్డరు చేసిన వ్యక్తి పోస్టాఫీసుకు ఫిర్యాదుచేశారు. పోస్టాఫీసువారు ఏమీ చర్య తీసుకోనందువల్ల ఉత్తర డివిజన్ పోస్టల్ సీ పి యం జీ కి [illegible] చెప్పారు. అప్పటికీ ఫలితం కనిపించనందువల్ల బొంబాయి పోస్టుమాస్టరు జనరల్‌ను కలుసుకోవలసి వచ్చింది.

మనియార్డరు అసలు ప్రతి పోయిందనీ, అందువల్ల నకలు మనియార్డరు ప్రతిని తయారుచేయాలని ఏప్రిల్ 16 న ఆదేశాలు యివ్వబడ్డాయని యిరవై రోజుల తరువాత నకలు మనియార్డరు ద్వారా డబ్బు చెల్లింపబడిందని విచారణలో తేలింది.

సోమవారం ఉన్నతస్థాయి సమావేశం

తుపాను నష్టాలపై విజయవాడలో

విజయవాడ, మే 24

సోమవారంనాడు విజయవాడలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని జరుపుతారు. ఈ సమావేశంలో ఇటీవల తుపాను వరదలవల్ల ఏర్పడిన నష్టాలను అంచనా వేస్తారు. సహాయక చర్యలను సమాలోచిస్తారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు, రెవెన్యూబోర్డు ప్రథమ సభ్యులు శ్రీ గురుస్వామి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొంటారు.

ముఖ్యమంత్రి విజయవాడకు 26 వ తేదీ సాయంత్రం 6 గంటలకు వస్తారు. 27, 28 తేదీలలో గుంటూరులో పర్యటన, 29 తెల్లవారుఝామున విజయవాడలో తిరిగి అదే రోజు కైకలూరు, భీమవరం పర్యటన అదే రోజు రాత్రికి విజయవాడచేరి 30 వ విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల సందర్శన అదే రోజు విమానంలో హైదరాబాద్‌కు పయనం.

విజయవాడకు 26 వ తేదీన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు, రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి రావు సాహెబ్, చీఫ్ ఇంజనీర్ శ్రీ [illegible] సత్యనారాయణరావు వ్యవసాయ డైరెక్టర్ శ్రీ టి. వి. రెడ్డిగార్లు విచ్చేస్తున్నారు.

మృతుల సంఖ్య 800 కు పెరిగినట్లు అధికారవార్త

విజయవాడ, మే 24

కోస్తాజిల్లాలలో ఇటీవల తుపానువల్ల చనిపోయినవారి సంఖ్య నేటిరాత్రి చాలా పొద్దుపోయిన తరువాత అందిన సమాచారం ప్రకారం 800 లకు పెరిగిందనీ మే 17 న గుంటూరుజిల్లా బాపట్లతాలూకా యానాదిపాలెంలో 400 మంది మరణించారని నేడు యిక్కడ రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు అన్నారు.

325 మంది జాడ యింకా తెలియలేదని గుంటూరు జిల్లాలోనే 700 మంది చనిపోయారని ఆయన చెప్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షలు వాయిదా

విశాఖపట్నం, మే 24

సోమవారం నుండి ప్రారంభం కానున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్షలను నాలుగు వారాల పాటు వాయిదా వేశారు.

పరీక్షలు జూన్ 28 నుండి ప్రారంభం కాగలవు.

శ్రీ జగన్నాథరెడ్డి

హైదరాబాద్, మే 24

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్‌చాన్స్‌లర్‌గా జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి-పుదుచ్చేరి ప్రిన్సిపాల్ శ్రీ జగన్నాథరెడ్డి నియమితులైనారు.

ప్రస్తుతం వైస్ చాన్సలర్‌గా వున్న డాక్టర్ వాసుదేవ్ పదవీ కాలం 1969 మే 31 తో ముగుస్తుంది. నిన్న ఇక్కడ విడుదల చేసిన అధికార ప్రకటనలో ఈ విషయం తెలియజేయబడింది.

మహారాష్ట్ర మంత్రి డా॥ జి. బి. ఖేద్‌ఖర్ మరణం

బొంబాయి, మే 25

మహారాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ జి. బి. ఖేద్‌ఖర్ హెచ్చుకు సంభవించిన అస్వస్థతవల్ల అమరావతిలో నేటి వుదయం 11కు మరణించారు. ఆయనవయస్సు 69 సంవత్సరాలు.

శ్రీ ఖేద్‌ఖర్‌కు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు.

నిన్న చండీగఢ్‌లో పర్యటన ముగించుకొని అమరావతికి తిరిగి వస్తుండగా ఆయనకు మెదడుకు సంబంధించిన జబ్బు వచ్చింది.

ఆయనకు చికిత్సచేసేనిమిత్తం బొంబాయి నుండి నలుగురు డాక్టర్లు వచ్చారు.

ఇక్కడి నుండి మృతదేహాన్ని రేపు ఉదయం 9 గంటలకు అకోలా తీసుక వెళతారు. సాయంత్రం 5 గంటలకు అంత్యక్రియలు జరుపుతారు.

ఆయన గౌరవార్థం మహారాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలపైనున్న జాతీయ పతాకాలను అవనతం చేశారు.

జీవిత సంగ్రహం

శ్రీ ఖేద్‌ఖర్ అనుభవజ్ఞుడైన కాంగ్రెస్ వాది. మాజీ లోక్‌సభసభ్యుడు. 1920 లో మహాత్మాగాంధీ పిలుపునందుకొని ఆయన స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఈయనను అనేకసార్లు అరెస్టు చేశారు. క్విట్ ఇండియా వుద్యమం సందర్భంలో ఆయన 3 సంవత్సరాల జైలుశిక్ష అనుభవించారు.

శ్రీ ఖేద్‌ఖర్ 1900 సంవత్సరంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు.

సోవియట్‌తో చర్చలకు చైనా అంగీకారం

సరిహద్దు సమస్యపై

హాంగ్‌కాంగ్, మే 25

వివాదాస్పదంగా వున్న మొత్తం సరిహద్దు సమస్యపై సోవియట్ యూనియన్‌తో సంప్రతింపులు జరిపేందుకు సంసిద్ధంగా వున్నట్లు నేడు చైనా తెలియచేసింది.

వివాదాస్పదంగా వున్న వివిధ సరిహద్దు భాగాలపైనే కాక మొత్తం వివాదాస్పద ప్రాంతం గురించి చర్చలు జరిపేందుకు సంసిద్ధంగా వున్నట్లు చైనా తెలియచేసింది.

చైనా-సోవియట్ సరిహద్దు ప్రాంతంలో వివాదాస్పదమైన వేరువేరు ప్రాంతాలపై సంప్రతింపులు జరపవలసిందిగా అంతకుముందు సోవియట్ యూనియన్ సూచనచేసింది.

దౌత్యస్థాయి చర్చలద్వారా సంప్రతింపులు, ఎప్పుడు, ఎక్కడ జరిగేది రెండుదేశాలు నిర్ణయించుకోవాలని నేడు పెకింగ్‌లో విడుదలచేసిన అధికారప్రకటనలో చైనా పేర్కొన్నది.

అంతవరకు సరిహద్దు ప్రాంతం వద్ద ఎటువంటి కవ్వింపుచర్యలు జరగకుండా సరిహద్దు దళాలకు ఖచ్చితమైన సూచనలు చేయాలని అప్పటివరకు యథా పరిస్థితిని కాపాడాలని ఆ ప్రకటనలో చైనా తెలియచేసింది. సరిహద్దు ప్రాంతంలోని వాస్తవ్యుల మామూలు కార్యక్రమాలను కొనసాగించేందుకు వీలుగా వారి వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదని చైనా పేర్కొన్నది.

సోవియట్ వైఖరి

చైనా చేసిన ప్రతిపాదనలను సోవియట్ యూనియన్ అధ్యయనంచేయగలదని తెలుస్తున్నది. సంప్రతింపులు జరిపేందుకు తేదీని, స్థలాన్ని నిర్ణయించేందుకు సోవియట్ ప్రయత్నించగలదని భావిస్తున్నారు.

కాలికట్, మే 25

కాలికట్‌కు సమీపంలోని ఒక ఇంట్లో ఒక పాత కట్టడం అకస్మాత్తుగా గతరాత్రి కూలిపోయి ముగ్గురు [illegible] దుర్మరణం పాలయ్యారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడినవారు జిల్లా ఆసుపత్రిలో చేర్పబడ్డారు.

తుపాను బాధితులైన

ఐ. ఎల్. టి. డి. కార్మికులకు ధనసహాయం: శ్రీ మల్లయ్యలింగం ప్రభృతుల చర్చల ఫలితం

గుంటూరు, మే 25

ఆంధ్రప్రదేశ్ ఐ.యల్.టి.డి. కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం. లింగం, కార్యదర్శి శ్రీ ఆర్. యల్. నరసింహారావులు, ఐ. యల్. టి. డి. చీఫ్ పర్సనల్ మేనేజర్‌తో తుపాన్ బాధితులైన కార్మికులకు సహాయంచేసే విషయం చర్చించిన ఫలితంగా ఆయన తుపాను బాధితులైన వారికి ఉచితంగా 25 రూపాయలు వడ్డీ లేకుండా 50 రూపాయలు అప్పు యివ్వడానికి అంగీకరించారు.

వారం రోజులపాటు కంపెనీలో మధ్యాహ్నం అన్నంపొట్లాలు సరఫరా చేయడానికి అంగీకరించారు. అలాగే కంపెనీ డాక్టరుచే అంటువ్యాధి నిరోధక ఇంజక్షన్లు యిప్పించాలని నిర్ణయించారు.

ఈ నిర్ణయాన్ని శ్రీ లింగం శ్రీనరసింహారావు చీరాల, చిలకలూరిపేట, [illegible] గుంటూరు వెళ్ళి అక్కడి యూనియన్ కార్యకర్తలకు తెలియచేశారు. వెంటనే తుపాను బాధితుల జాబితాలు తయారుచేసి మేనేజ్‌మెంటుకు యివ్వడానికి ఏర్పాట్లు చేశారు.

ఈ మూడు కేంద్రాలలో ఐ.యల్.టి.డి. కార్మికులను కలుసుకొని వారి పరిస్థితులను విచారించారు.

చీరాలలో శ్రీ పెదపల్లి శ్రీరాములు, చిలకలూరిపేటలో శ్రీగాదం నారాయణరావు, గుంటూరులో శ్రీ పోతకాని లక్ష్మయ్య పై నాయకులతో వున్నారు.

చీరాల సహకార స్పిన్నింగ్‌మిల్లు కార్మిక నాయకులు శ్రీ పెదపల్లి శ్రీరాములు, శ్రీ వి. గంగాధరరావు మేనేజింగ్ డైరెక్టరును కలుసుకొని కార్మికులకు సహాయం చేయవలసిన అవసరాన్ని వివరించారు.

మున్సిపల్ కార్మికులను శ్రీ గాజుల రామలింగయ్య కలుసుకొని పరిస్థితిని తెలుసుకొన్నారు.

ఎస్.ఎస్.పి. జాతీయ కార్యవర్గ సమావేశం

పాట్నా, మే 25

సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం నేడు ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశానికి పార్టీ ఛైర్మన్ శ్రీ కర్పూరీ ఠాకూర్ అధ్యక్షత వహించారు.

ఎస్.ఎస్.పి. నూతనజాతీయ కార్యవర్గం ఎన్నికైన తరువాత సమావేశం జరగడం ఇదే ప్రథమం.

సమావేశానికి శ్రీ జార్జి ఫెర్నాండెజ్, శ్రీ రబీరాయ్ ప్రభృతులు హాజరయ్యారు.

శ్రీ జోగేంద్ర, చంద్రప్పన్ ప్రభృతుల విడుదల

న్యూఢిల్లీ, మే 25

నిరుద్యోగానికి వ్యతిరేకంగా పార్లమెంటు ముందు జరిగిన సత్యాగ్రహం సందర్భంగా అరెస్టయిన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జోగేంద్ర దయాళ్, యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రప్పన్‌ను ఈనెల20 వ తేదీన విడుదల చేశారు.

శ్రీజోగేంద్రదయాళ్, శ్రీ చంద్రప్పన్‌ను మరొక 131 మంది సత్యాగ్రహులతోకలిసి మే 15 వ తేదీన అరెస్టయ్యారు. అరెస్టయిన మిగతా సత్యాగ్రహులనుకూడా విడుదల చేశారు.

మానసిక అస్వస్థతకు గురయిన్న దేశం వస్తున్న సోవియట్ దౌత్యోద్యోగిని ఆస్ట్రియా ప్రభుత్వం అరెస్టు చేసినందుకు మాస్కో నిరసన తెలిపింది.

దాళ్వాధాన్యం కొనుగోలులో మిల్లర్ల అన్యాయం

భీమవరం, మే 24

భీమవరం తాలూకాలో ఆకివీడు, ఉండి గ్రామాలవద్ద, భీమవరం పట్టణాలలోగల రైస్ మిల్లర్లు తడిసిన దాళ్వా ధాన్యాన్ని 75 కిలోల బస్తాకు 15 రూపాయలకు కొంటున్నారు.

రైతులకు ఇంతకంటే హెచ్చు ముట్టడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు న్యాయమైన రేటు యివ్వడానికి చర్యలు తీసుకోవాలని యిక్కడి రైతాంగం కోరుతున్నది.

ముంపు ప్రాంతాలలో ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలుచేయాలని కోరుతున్నారు.

దాళ్వా ధాన్యం బస్తా 1 కి రు. 40 లు మార్కెట్టు రేటు వుండగా ధాన్యం తడిసినదనే కారణంతో మిల్లర్లు మరీ తక్కువ రేటుకుఅడగటం అన్యాయమని భావిస్తున్నారు.

లక్ష్మీనరసింహపురంలో రు. 16 లక్షల ధాన్యం గంగపాలు

భీమవరం తాలూకా వెంపాడ శివారు లక్ష్మీనరసింహపురం గ్రామంలో రు. 16 లక్షల విలువగల ధాన్యం గంగపాలైంది.

పొలాల్లో యింకా 3 అడుగులోతున నీరు నిలిచివున్నది.

రైతులు, బంజరు సాగుదార్లు, మాజీ సైనికులు, రాజకీయ బాధితులు, పేద రైతాంగం దాళ్వా పెట్టుబడులకు అప్పుచేసి మొదటి పంట ద్వారా వచ్చిన డబ్బు రెండవ పంటకు పెట్టుబడి పెట్టి తుపానుకు గురై తీవ్ర నష్టాన్ని పొందారు.

కొద్ది రోజులలో వేయనున్న మొదటి పంటకు పెట్టుబడులు దొరకక అయోమయ స్థితిలో వున్నారు.

శిస్తు రెమిషన్ యివ్వాలని, విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని, మొదటి పంటకు ప్రభుత్వం పెట్టుబడులు పెట్టాలని రైతులు కోరుతున్నారు.

తణుకు తాలూకాలో తీవ్ర నష్టం

తణుకు, మే 24

తుపానుమూలంగా తణుకు తాలూకాలోని పెసరపంట పూర్తిగా దెబ్బతిన్నది.

భూమిశిస్తు వసూళ్ళను, రుణాల వసూళ్ళను వెంటనే ఆపివేయాలని, తుపానువల్ల దెబ్బతిన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందచేయాలని పశ్చిమగోదావరిజిల్లా కర్షక సమాజం కార్యదర్శి శ్రీ బి. క్రిష్ణానంద్ తిలక్ ప్రభుత్వాన్ని కోరారు.

పంగాచియా వ్యవసాయ క్షేత్రంపై నక్సలైట్ల దాడి

మోతీహారి, మే 25

ఇక్కడికి దగ్గరగా వున్న పంగాచియా గ్రామంలోని ప్రైవేటు వ్యవసాయ క్షేత్రంపై సాయుధులైన 200 మంది నక్సలైట్లు గత బుధవారం దాడిచేసినట్లు తెలుస్తున్నది.

వ్యవసాయక్షేత్రంలో నిలవచేసిన ధాన్యాన్ని వారు ఎత్తుకుపోయారు. వ్యవసాయ క్షేత్రానికి చెందిన గుడిసెకు నిప్పంటించారు.

ఏలూరు స్త్రీల కాలేజీ వ్యవహారాల దర్యాప్తుకు కమిటీ

విశాఖపట్నం, మే 25

ఏలూరులోని సెంట్ థెరిస్ స్త్రీల కళాశాల ఉద్యోగ నియామకంపై సంబంధించి వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపేందుకు ఆంధ్రా యూనివర్శిటీ సిండికేట్ ముగ్గురు సభ్యులతో విచారణకమిటీని నియమించింది.

విచారణ కమిటీలో శ్రీ యమ్. డి. కె. సర్వేశ్వరశాస్త్రి, డాక్టర్ శ్రీరామమూర్తి, ఆర్. సుబ్బయ్యలు వున్నారు.

ఆరోపణలపై ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా ప్రాథమిక దర్యాప్తు జరిపారు.

[illegible] కాలేజీ మేనేజిమెంట్ అక్రమంగా వేతనాలు చెల్లిస్తున్నదని తెలియజేస్తూ పెట్టనున్న పిటీషన్‌పై కూడ కమిటీ దర్యాప్తు జరుపుతుంది.

కిర్లోస్కర్ ఇంజిన్ పంప్ సెట్

కిర్లోస్కర్ ఇంజిన్ పంపుసెట్లు ఉత్తమమైన పారిశ్రామిక పరిశోధనల ఫలితముగా తయారైనవి కనుక వాటిని నమ్మకముగా నడపవచ్చును మరియు అవి నమ్మకముగా పనిచేస్తాయి. [illegible] కనుక అనుభవజ్ఞులైన మరియు తెలివైన వ్యవసాయదారులు కిర్లోస్కర్ ఇంజిన్ పంపుసెట్లనే ఎన్నుకుంటున్నారు. [illegible] అమ్మకపు తరువాత నిర్విఘ్న గ్యారంటీ కలదు.

వివరములకు యీ క్రిందివారికి వ్రాయండి

కిర్లోస్కర్ బ్రదర్స్ లి.

ఉద్యోగభవన్, తిలక్‌రోడ్, పూనా-2

STUSA KTI 1467

బ్రాంచి ఆఫీసు: మెస్సర్స్ కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

338/2 & 3 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

సూడాన్‌లో సైనిక తిరుగుబాటు

కైరో, మే 25

సైనిక తిరుగుబాటు ద్వారా సూడాన్ ప్రభుత్వాన్ని నేడు కూలద్రోసివేసినట్లు మధ్యాసియా వార్తా సంస్థ తెలియచేస్తున్నది.

ఓమ్‌దుర్మాన్ రేడియో వార్తను ఉటంకిస్తూ [illegible] ఆవామీల్లా నాయకత్వాన నూతన ప్రభుత్వం ఏర్పాటైనట్లు మధ్యాసియా వార్తాసంస్థ పేర్కొన్నది. నూతన ప్రభుత్వంలో ఆవామీల్లా విదేశాంగ మంత్రిగాకూడ వ్యవహరిస్తారని ఆ వార్తాసంస్థ తెలియచేసింది.

సూడాన్ ప్రధాన మంత్రి మహ్మద్ అలీ అహమ్మద్ మహగౌబ్ గతి ఏమయిందీ ఇంతవరకు సమాచారం అందలేదు.

ప్రభుత్వంలో వున్న విభేదాల కారణంగా పోయిన నెలలోనే రాజీనామా చేయగలనని ప్రధాని మహగౌబ్ (61 సంవత్సరాలు) ప్రకటించారు. క్రొత్తమంత్రివర్గ సభ్యుల్ని కూర్చుకోవలసిందిగా మంత్రివర్గం ప్రధానిని వత్తిడి చేసింది.

క్రొత్తప్రభుత్వంలో రక్షణశాఖమంత్రిగా నియమించబడిన కల్నల్ జాఫర్ మహ్మద్ ఎల్. నిమిరి ఒమ్‌దుర్మాన్ రేడియోద్వారా చేసిన ప్రకటనను మధ్యాసియా వార్తా సంస్థ ప్రకటించింది.

ప్రియమైన దేశప్రయోజనాలను రక్షించేందుకు మాత్రమే ఈపనిచేసినట్లు అధికారంలోకి వచ్చిన కల్నల్ జాఫర్ పేర్కొన్నారు.

మే 19న తేదీన జరిగిన కాంగో స్వాతంత్ర్య ఉత్సవాలలో పాల్గొనేందుకు సూడాన్ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఎల్ అజహరి ఐదు రోజులక్రితం కాంగోకు వెళ్ళారు. ఆయన తిరిగి మాతృదేశం తిరిగి వచ్చిందీ లేనిదీ యింకా తెలియరాలేదు.

సూడాన్‌కు 1956లో స్వాతంత్ర్యం వచ్చిననాటినుండి స్థిరత్వం లభించలేదని కల్నల్ జాఫర్ పేర్కొన్నారు. సూడాన్ చరిత్ర విషాదంతో నిండివున్నదని ఆయన పేర్కొన్నారు.

పాలస్తీనా విముక్తికొరకు అరబ్ రాజ్యాలు జరుపుతున్న పోరాటంలో సూడాన్ నిర్దిష్టమైన భాగస్వామ్యం వహించేందుకు ప్రజలు ప్రభుత్వాలను తిరస్కరించారని ఆయన అన్నారు.

శాంతియుతంగా వుండవలసిందిగా జాఫర్ ఆ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఆంధ్రప్రదేశ్ రైతులారా!

రసాయన ఎరువుల రంగంనుండి

మీకొక మహత్తరవార్త!

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి. వారి

ట్రాంబే యూనిట్

ప్రజాదరణ పొందిన సుఫల 20 : 20 : 0 తో పాటు ప్రవేశపెడుతున్న

రెండు నూతన మిశ్రమ ఎరువులు

సుఫల 18:18:9

(నత్రజని 18 శాతం; భాస్వరం 18 శాతం; పొటాష్ 9 శాతం)

సుఫల 15:15:15

(నత్రజని 15 శాతం; భాస్వరం 15 శాతం; పొటాష్ 15 శాతం)

సుఫల 20:20:0 ని మీరు వాడారు. అది మీ అభిమానాన్ని చూరగొన్నది. కొత్తగా వస్తున్న బ్రహ్మాండమైన రెండు సుఫల మిశ్రమ ఎరువులు సుఫల 18 : 18 : 9 సుఫల 15 : 15 : 15 మీ పంటపైరుల వివిధ అవసరాల నిని తీర్చుతాయి. ఉత్తమ శ్రేణికిచెందిన ఈ మిశ్రమ ఎరువుల్లో నత్రజని/భాస్వరములతోపాటు పొటాష్ కూడా వుంది.

- కొనుగోలు, రవాణా, కూలి ఖర్చులు పొదుపుకే వీటి కేంద్రీకరణ జరిగింది
- గ్యారంటీగా వీటిలో కల్తీ లేదు.
- వీటిలో ప్రతిరీ మొక్కకు సంపూర్ణాహారమే.

సుఫల పుష్కలంగా పంట నివ్వటమే కాదు; భూసారాన్ని కూడా పెంపు చేస్తుంది. సుఫల ఎరువులు ఉత్తమ ఫలితాన్నిస్తాయి; అధిక లాభాలు తెస్తాయి. రైతులందరికీ విశ్వాస పాత్రమైన ఎరువు — సుఫల.

మీ అవసరాలకోసం ఆంధ్రప్రదేశ్ అంతటా వున్న మా అధికారం పొందిన విక్రేతలను సంప్రదించండి.

ఉచిత భూసార పరీక్షలకూ, సేద్యపద్ధతుల సూచనకూ, ఇతర వివరాలకూ వ్రాయండి.

ఆగ్రోనమిస్టు ఏరియా ఆఫీస

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ట్రాంబే యూనిట్

6-10-173, ఫతే మైదాన్ రోడ్, హైదరాబాదు.

Kiron

రేడియో

మంగళవారం మే 27
శక 1891 ★ జ్యేష్ఠ 6

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 మాడభూషి రామలక్ష్మి, రంగనాథం, మద్దాలిగిరి రావు: మృదంగం; 7.45 సంగీతశిక్షణ (జావళియర్లకు) 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 వెలిది సుబ్బారావు: వేణువు; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితా వాణి; 1.30 ఆం. వా; 1.40 పసిడి పంటలు; 1.50 తె. వా. 2.00 వాతావరణసూచన, సమాప్తి.

సాయంత్రం. 5.30 మృదంగం; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 పురాణకాలక్షేపం; 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 కల్పలత; 7.00 తె. వా; 7.15 పంటసీమలు; 7.45 రేడియో వార్తావాహిని; 8.00 ఆధునిక ప్రపంచము-నెహ్రూ ఆదర్శాలు; 8.15 ఢిల్లీ నుండి రిలే. 8.25 నెహ్రూజీపై గేయాలు: ఎస్. గోపాలరత్నం; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 లలిత సంగీతం; 9.30 చిట్టిబాబు: వీణ; క్రోవ్విడి హనుమంతరావు: మృదంగం; 10.30 ఆం. వా; 10.35 జనగణమన - సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.35 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 వి. వలె; 7.45 సంకీర్తనం; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 వి. వలె; 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 వనితావాణి; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం; (హైదరాబాద్ కథలు మ్యాగజీన్): 6.25 వ్యవసాయదారులకు; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 జవహర్‌లాల్ నెహ్రూ జీవిత విశేషాలు; ప్రసంగం: 7.30 లలిత సంగీతం; 7.45 వార్తావాహిని; 8.00 మీరు కోరిన పాటలు; 8.30 గానసుధ; 8.45 హిం. వా; (కడప, విశాఖపట్టణాలు మాత్రం): 9.00 ఆం. వా; 9.15 ఆయుర్వేదం; 9.30 [illegible] వా: 10.35 వాతా సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా 5.55 నుండి రాత్రి 10.35 వరకు
శనివారములు మాత్రము

సా 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా 5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 ఆం. వా; 6.45 సుగమ సంగీత్; 7.00 ఉస్తాద్ బిలాయత్ హుస్సేన్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 జె. ఎమ్ డొమింగో, వయొలిన్; 2.10 ఆ. వా; 2.20 జె. ఎమ్. డొమింగో: వయొలిన్; 2.30 స్త్రీల కార్యక్రమము (హిందీ); 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 గుండేరావు హర్కారే ప్రసంగం (హిందీ); 8.15 రేడియో వార్తావాహిని; 8.25 జె. ఎమ్ డొమింగో: వయొలిన్; 8.45 హిం. వా; 9.00 చిత్రపటిసే; 9.15 ఆ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 భీమ్‌సేన్ జోషి: ఖయాల్; 10.30 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీత మంజరి; 7.30 ఎస్. ఎల్. గానసరస్వతి; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 ప్రసార సమాప్తి.

(211.3 (మీ 1420 కి. సై.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 ఆం వా; 1.40 వార్తాగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

[illegible] 5.30 [illegible] 6.00 [illegible]; 7.00 తె. వా; 7.15 ఆర్. సరస్వతి; 7.45 గీతమాలిక; 8.15 రేడియో మ్యాగజీన్ ఢిల్లీ నుండి రిలే; 8.25 ఇతర [illegible] సంగీతం; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 పాశ్చాత్యసంగీతం; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన - జనగణమన - సమాప్తి.

తెలంగాణా ప్రజా సమితిలో ముసలం

చెన్నారెడ్డికి చుక్కెదురు

(విశాలాంధ్ర విలేకరి) హైదరాబాద్, మే 24

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రోద్యమానికి విద్యార్థి కార్యాచరణ కమిటీతో కలిసి నాయకత్వం వహిస్తున్న తెలంగాణా ప్రజాసమితి నాయకత్వాన్ని అప్రతిష్ఠపాలైన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి చేపట్టడంతో సమితి రెండుగా బ్రద్దలైంది.

ప్రత్యేక రాష్ట్రోద్యమానికి యిన్నాళ్లూ వెన్నెముకగా ఉంటూ వచ్చిన విద్యార్థిలోకంలో అధిక సంఖ్యాకులు విద్యార్థి నాయకుడు శ్రీధరరెడ్డి నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణా ప్రజాసమితిని ఏర్పాటు చేసుకున్నారు.

పూర్వపు తెలంగాణా ప్రజా సమితి కార్యాలయం శ్రీధరరెడ్డి వర్గానికి దక్కడం, అదే వేళకు మరో సమితి ఏర్పడటం గమనార్హమైన విశేషాలు.

సమితి నాయకత్వం డా॥ చెన్నారెడ్డివంటి విరోధోపహతుడు, అవినీతిపరుడైన కాంగ్రెసు రాజకీయ నాయకుని చేతికి పోవడం తెలంగాణాకు చెందిన లాయర్లు, తెలంగాణా ఎన్. జి. వో. లు, కళాశాలాధ్యాపకులూ, వర్తకులలో చాలామందికి రుచించటంలేదు.

ప్రత్యేక తెలంగాణా కోర్కెను బలపరుస్తున్న సంయుక్త సోషలిస్టుపార్టీ వర్గంలో కూడ విభేదాలు పొడసూపాయి. ఎస్. ఎస్. పి. లోని అల్పసంఖ్యాకమైన బద్రీ విశాల్ పిట్టీ వర్గం డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వాన పనిచేయడానికి సుముఖత చూపుతుండగా, అధిక సంఖ్యాక వర్గం అందుకు విముఖత చూపుతోంది. ఇంతకు ముందే చీలిన రాష్ట్ర ఎస్. ఎస్. పి. లో మరో చీలిక వచ్చే సూచన స్పష్టంగా కనిపిస్తోంది.

పోటీ తెలంగాణా ప్రజాసమితి విద్యార్థి నాయకులకు సన్నిహితుల ద్వారా, చెన్నారెడ్డి ముఠాతో ప్రసక్తి లేకుండా వారి ఆందోళనోద్యమాన్ని కొనసాగించాలని నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది.

ప్రత్యేక కాంగ్రెసు కమిటీ

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని కోరే తెలంగాణా కాంగ్రెసు వాదులు జూన్‌లో ఒక సదస్సును జరిపి, అందులో తెలంగాణా కాంగ్రెసు కమిటీని ఏర్పరచవచ్చును.

ఈ విషయాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న పత్రికలవారికి యిక్కడ వెల్లడించారు. మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి, 1962 ఎన్నికల్లో శ్రీ వందేమాతరం రామచంద్రరావుచేతిలో ఓడిపోయిన శ్రీ కె వి. రంగారెడ్డి జూన్ 1 న జరగబోయే యీ సదస్సుకు అధ్యక్షత వహించుతారని కూడా ఆయన చెప్పారు.

నిన్న ఉదయం జరిగిన వర్కింగ్ సమావేశంలో తెలంగాణాకు రాష్ట్ర ప్రతిపత్తి [illegible] కాంగ్రెసు కమిటీకి చిత్తు ప్రణాళికను తయారుచెయ్యటానికి, కోస్తా జిల్లాల్లో యిటీవల సంభవించిన తీవ్ర నష్టాలకు గురైన ప్రజలకు సానుభూతిని తెలుపుతూ మరో తీర్మానం చెయ్యడానికి కమిటీ కార్యవర్గానికి అధికార మివ్వబడింది.

పెద్దమనుషుల ఒప్పందం మేరకు తెలంగాణా కాంగ్రెస్ కమిటీ 1962 వరకు కొనసాగవలసి వుంది. అయితే, అప్పట్లో ప్రబలంగావున్న ఆంధ్ర నాయకత్వం శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహించిన కాలంలో తెలంగాణా కాంగ్రెస్ కమిటీని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో విలీనం చేశారు. ఇందులో శ్రీ నీలం సంజీవరెడ్డి హస్తముకూడ ఎంతైనా తక్కువకాదని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

తెలంగాణాకు ప్రత్యేక కాంగ్రెస్ కమిటీ ఏర్పడి వుంటే తెలంగాణా ప్రజల ప్రయోజనాల పట్ల అది శ్రద్ధ వహించి యుండేదని కూడా ఆయన చెప్పారు.

ప్రతాపరెడ్డి ఖండన

ఇటీవల డాక్టరు చెన్నారెడ్డి చేసిన ప్రకటన రెచ్చగొట్టేదిగాను, అమాయక ప్రజలను సంఘ వ్యతిరేక చర్యలకు పురికొల్పేదిగాను వున్నదని ఆంధ్రప్రదేశ్ సమైక్యతా సమితి అధ్యక్షుడు శ్రీ టి. ప్రతాపరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ చెన్నారెడ్డివంటి నాయకుడు ప్రజలను యిలా దౌర్జన్యకాండకు రెచ్చగొట్టే స్థితికి దిగజారటం దురదృష్టకర విషయమనీ, తెలంగాణాలో పనిచేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆఫీసర్లపై హింసాచర్యలకు పూనుకొమ్మనీ, ఆందోళనకారులపై చర్యలు తీసుకునే పోలీసు అధికారులపై ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తర్వాత తీవ్రచర్యలు గైకొనబడతాయన్న హెచ్చరికనుబట్టి, డాక్టర్ చెన్నారెడ్డి సంఘ వ్యతిరేకభావాలు బయటపడుతున్నవనికూడా ఆయన తెలియజేశారు.

గోడలపై వ్రాయబడిన అసభ్యమైన అశ్లీలపు వ్రాతలు "తెలంగాణా ప్రజల భావాలను ప్రతిబింబాయి" అన్న డాక్టర్ చెన్నారెడ్డి మాటలు అప్రస్తుతమైనవనీ, తెలంగాణా ప్రజలభావాలకు పూర్తిగా భిన్నమైనవనీ ఆయనఅన్నారు. తెలంగాణా ప్రజల భావాలకు వక్రభాష్యాలు చెప్పవద్దని డాక్టర్ చెన్నారెడ్డికి సూచించారు.

తెలంగాణా ప్రజల్లో అధిక సంఖ్యాకులు ఆంధ్రప్రదేశ్ సమైక్యతనే కోరుతున్నారనీ చెన్నారెడ్డిగారి [illegible] తాము వ్యతిరేకులమని [illegible] చెయ్యవలసిందిగా తెలంగాణా ప్రజలకు శ్రీ ప్రతాపరెడ్డి విజ్ఞప్తి చేశారు.

విరోధోపహతుడైన శ్రీ చెన్నారెడ్డివంటి నాయకుల దురుద్దేశాలను గుర్తించి, తమ విలువైన జీవితాలను చేతులారా పాడుచేసుకోక కళాశాలలకు హాజరై, పరీక్షలకు కూర్చోవలసిందిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు శ్రీ ప్రతాపరెడ్డి విజ్ఞప్తి చేశారు.

వీరారెడ్డి విమర్శ

హైదరాబాద్, మే 24

ఇంతకాలం యితర సంస్థల సహాయ సహకారాలతో ప్రత్యేక తెలంగాణాకోసం తెలంగాణా ప్రజా సమితి హుందాగా జరిపిన ఉద్యమానికి యిప్పుడు దెబ్బతగిలిందని తెలంగాణా ప్రజా పార్టీ అధ్యక్షుడు శ్రీ వి. బి. వీరారెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాసమితికి చెందిన కొందరు ప్రముఖ [illegible] వల వ్యక్తిస్తూ ప్రకటించిన మేరకు తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు ఏర్పాటుచేసి యుండవలసిందేగాని, ప్రజాసమితి నాయకత్వాన్ని మాయచేసి యుండవలసిందికాదు.

1956 లో ఒకమారు డాక్టర్ చెన్నారెడ్డి రాజకీయాల ఫలితంగా తెలంగాణా ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని పొందే అవకాశాన్ని కోల్పోయారు. ఇటీవల మరల ఆయన చేసిన బాధ్యతా రహితమైన ప్రకటన మూలంగా తెలంగాణా ప్రజలు స్వంత రాష్ట్రాన్ని పొందే అవకాశాన్ని మరో మారు పోగొట్టుకున్నారు.

వినీత మనస్కులై, నిస్వార్థపరులుగా ప్రవర్తించి, తెలంగాణా ప్రజలు తమనూతన నాయకత్వాన్ని ఎనుగొనేందుకు తోడ్పడటమొక్కటే డాక్టర్ చెన్నారెడ్డి తెలంగాణా ప్రజలకుచేయగల ఏకైక సహాయం. అంతేగాని, ప్రత్యేక రాష్ట్రసాధనకై ప్రజలు జరుపుతున్న సమైక్య కృషికి భంగం కలిగించే నాయకత్వ స్థానంలో బైఠాయించటం కాదు వారు చెయ్యవలసిన పని అనికూడా శ్రీ వీరారెడ్డి తెలియజేశారు.

విద్యార్థులకు చాదర్ ఘాట్ హెడ్మాస్టరు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 25

హెచ్. యస్. సి. (క్రొత్త 10 వ తరగతి) విద్యార్థుల గుర్తింపు సర్టిఫికెట్లు వచ్చాయనీ, వాటికి విద్యార్థులు తమ తమ ఫొటోలను అంటించాలి కాబట్టి విద్యార్థులు స్కూలుకురావాలని చాదర్‌ఘాట్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు తెలియజేస్తున్నారు. ఆయా తరగతుల ఉపాధ్యాయులు కూడా స్కూలుకు వచ్చి "గుర్తింపు సర్టిఫికెట్ల"ను పూర్తిచేయవలసిందిగా ప్రధానోపాధ్యాయుడు ఆదేశాలు పంపారు.

లోకల్ రైలును కూల్చటానికై దుండగుల యత్నం

బొలారం-మేడ్చల్‌ల మధ్య

హైదరాబాద్, మే 25

బొలారం - మేడ్చల్‌ల మధ్య నడిచే లోకల్ రైలును పడకొట్టేందుకు కొందరు దుండగులు నిన్న ప్రయత్నించిన విషయాన్ని రైల్వే అధికారులు ఇక్కడ తెలియజేశారు.

తెలంగాణా ఆందోళన కారణంగా అనుమానింపబడుతున్న దుండగులు బొలారం మేడ్చల్ స్టేషన్ల మధ్యగల ఒక వంతెనపై ఆరు గుండ్రాళ్ళను పెట్టినట్లు రైల్వే కేంద్ర కార్యాలయానికి అందిన వార్తలను బట్టి తెలుస్తోంది.

గుండ్రాళ్ళను తాకిన లోకల్ ట్రెయిన్ బోల్తా పడలేదుగాని, ఇంజనుకు ముందుండే కౌకాచర్ తునాతునకలైంది. రెండు పెట్టెలు కూడా స్వల్పంగా దెబ్బతిన్నాయి. అయితే ప్రయాణీకులెవరికీ గాయాలేమీ తగలలేదు.

సికిందరాబాద్ - వాడీ సెక్షన్‌లోని [illegible] - [illegible] స్టేషన్ల మధ్యగల టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగలను, [illegible] స్టేషన్ సమీపంలోని సిగ్నల్ తీగలను కూడా ఆందోళనకారులు నిన్న త్రెంచివేశారు. సిగ్నల్ దీపాల (లైట్ల)ను కూడా వారు ఎత్తుకు పోయినట్లు తెలుస్తోంది.

తక్షణం కాలేజిలు ప్రారంభించాలి

ఉస్మానియా విద్యార్థుల ఫోరం డిమాండ్

28 వ తేదీన ప్రదర్శనకు సమాయత్తం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 25

తక్షణం కళాశాలలను పునఃప్రారంభించవలసిందిగాను, పరీక్షలు నిర్వహించవలసిందిగా డిమాండుచేస్తూ ప్రభుత్వ అధికారులకు మెమొరాండం సమర్పించడానికి యూనివర్శిటీవద్దకు విద్యార్థులు ప్రదర్శన జరపడానికి ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల ఫోరం సన్నద్ధమౌతున్నది.

28 వ తేదీ ఉదయం 9 గంటలకు విద్యార్థులు లేడీ హైదర్‌క్లబ్ వద్దచేరి తమకోర్కెల పత్రాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్‌కు, విద్యాశాఖామంత్రికి అందజేసేందుకు అక్కడినుండి ప్రదర్శనగా వెళతారని విద్యార్థుల ఫోరంకుచెందిన శ్రీ రాజేంద్రప్రసాద్ నిన్న ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళనఫలితంగా నాలుగుమాసాలుగా కళాశాలలను మూసివేయడం, విద్యార్థులు ఎంతో విలువైనటువంటి విద్యాసంవత్సరాన్ని కోల్పోవలసిరావటం దురదృష్టకరమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తమకు చదువుకోవాలని, పరీక్షలు వ్రాయాలని ఆసక్తివున్నప్పటికీ తమవాణిని వినిపించలేకపోయామని అన్నారు.

విద్యార్థిలోకం కోర్కెలకొరకు విద్యార్థులంతా ఆ ప్రదర్శనలో పాల్గొని, జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అశ్లీల వ్రాతలపై చెన్నారెడ్డి వ్యాఖ్య

కస్తూరిబాయి ఖండన

హైదరాబాద్, మే 25

రాజధాని నగరంలో గోడలపై వ్రాయబడిన అశ్లీల నినాదాలను చెరిపివేసే ఉద్యమాన్ని ఖండిస్తూ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కరీంనగర్ సమావేశంలో ప్రసంగించడం తమ సంఘానికే గాక యావత్ మహిళా లోకానికి, నాగరిక ప్రపంచానికి విభ్రమం కలిగించిందని తెలుగు నాడు శాంతి సమితి మహిళావిభాగ కన్వీనర్ శ్రీమతి బి. కస్తూరిబాయి నిన్న ఒక ప్రకటనలో తెలిపారు.

గోడలపై వ్రాతలు ప్రజాతంత్ర విరుద్ధమైనవికావని అంటూ వాటిని చెరిపివేసే ఉద్యమం అసందర్భమని చెప్పేవరకు చెన్నారెడ్డి వెళ్ళడం ఎంత అన్యాయమో గ్రహించాలన్నారు. మహిళావిభాగానికి రాజకీయాలతోగాని, ప్రస్తుత ఆందోళనతోగాని ఏవిధమైన సంబంధం లేకున్నది విస్పష్టం మా లక్ష్యాన్ని, [illegible] ప్రకటించినామన్నారు.

అసభ్యకరము, అమానుషము అవమానకరమైన వ్రాతలను చెరిపివేయుటం అసందర్భమని డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొనడమంటే మహిళాలోకాన్ని అవమానించడాన్ని పరోక్షంగా బలపరచడాన్ని ప్రోత్సహించడం కాదా? ఆత్మాభిమానంగల ఏ స్త్రీ అయినా అటువంటి వ్రాతలను ఎలా సహిస్తుంది. కేంద్రమంత్రి పదవిని నిర్వహించిన వ్యక్తి ప్రస్తుతం కేవలం తన రాజకీయ కర్తృత్వంతో తన కుమార్తెను, చెల్లెండ్రను, తల్లులను అవమానించడానికి వెనుకాడటంలేదు అని ఆమె అన్నారు.

గోడలపై వున్న అసభ్య వ్రాతలు "తెలంగాణా ప్రజల అభిప్రాయాన్ని" ప్రతిబింబిస్తున్నవని చెన్నారెడ్డి చేసిన ప్రేలాపనను తీవ్రంగా ఖండిస్తూ కొందరు మున్సిపల్ కార్పొరేటర్‌లతో సహా 20 మంది సంఘ సేవికలు, మాజీ శాసనసభ్యురాలొకరు కూడా ప్రకటన చేశారు.

ప్రజా సమితి ఫోర్జరీ ప్రకటన

మరో ఇరువురు శాసనసభ్యుల ఖండన

హైదరాబాద్, మే 25

ప్రత్యేక తెలంగాణాను బలపరుస్తున్న శాసనసభ్యులంటూ ప్రజాసమితి విడుదల చేసిన జాబితాలో చేర్చబడిన టి. రంగారెడ్డి, ఎం. ఎల్. ఎ; పి. రంగారెడ్డి ఎం. ఎల్. సి. తమ పేర్లు చేర్చబడటాన్ని ఖండిస్తూ నిన్న ఒక ప్రకటన చేశారు.

ప్రస్తుతం డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వాన గల తెలంగాణా ప్రజాసమితి మూడు రోజుల క్రితం విడుదలచేసిన ఒక జాబితా ప్రకటనలో మరో ఆరుగురు శాసనసభ్యులు ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపరుస్తున్నారని పేర్కొనబడింది. ఆ జాబితాలో పై ఇరువురు పేర్లుకూడా వున్నవి. వారిరువురు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు.

ఆ ప్రకటన విడుదలచేసిన మరునాడే నిజామాబాద్‌కు చెందిన శాసనసభ్యుడు శ్రీ విఠల్ రెడ్డి తెలంగాణా ప్రజా సమితి తన సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు, తాను ప్రత్యేక తెలంగాణావాదిని కానని, ఆంధ్రప్రదేశ్‌లో భాగంగానే తెలంగాణా అభివృద్ధి చెందుతుందని విశ్వసించే వ్యక్తినని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

తాము ప్రత్యేక తెలంగాణాను బలపరుస్తున్నట్లు "మేము ప్రకటన చేయలేదు. మా తరఫున ప్రకటన విడుదల చేయడానికి ఎవరికీ అధికారమివ్వలేదు" అని శ్రీయుతులు రంగారెడ్డి, లింగారెడ్డి నిన్న ప్రకటించారు. దీనితో ముగ్గురు శాసనసభ్యులు ప్రజా సమితి ప్రకటనను ఖండిస్తూ ప్రకటనలు చేశారు. ఇంతవరకు తెలంగాణా ప్రజా సమితి ప్రకటించిన శాసనసభ్యుల పేర్లనీ, దాదాపు సగంకావని తెలుస్తున్నది.

ఎన్. జి. ఓ. లకు ప్రభుత్వోద్యోగుల హెచ్చరిక

హైదరాబాదు, మే 25

ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణా ఆందోళనలో ఉద్యోగులు పాల్గొనటం పట్ల నిన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల, ట్రేడ్ యూనియన్ నాయకుల సమావేశం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ సమావేశానికి ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో హాజరైనారు.

ప్రభుత్వోద్యోగుల ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ గౌస్ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రస్తుత ఎన్. జి. ఓ. సంఘ నాయకత్వం రాజకీయపార్టీల నిధులు పొందుతూ కొమ్ముకాస్తున్నదని, ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లను ప్రక్కన బెడుతున్నదని ఆ సమావేశం అభిప్రాయపడింది.

ఎన్. జి. ఓ. లు వెనుకంజవేసి, రాజకీయాలకు లోనుగావడాన్ని ప్రతిఘటించక పోతే ఉద్యోగులను రాజకీయాల నుండి, వాటి అంతరంగిక కుమ్ములాటల నుండి దూరంచేయడానికిగాను ప్రభుత్వోద్యోగులు ఎన్. జి. ఓల కార్యాలయం ఎదుట ధర్నా జరుపుతారని ఆ సమావేశం హెచ్చరించింది.

విద్యార్థులకు మేలు

పరీక్షా పత్రాలలో

హైదరాబాద్, మే 25

నాలుగు మాసాలుగా జరుగుతున్న తెలంగాణా విద్యార్థుల ఆందోళన పరీక్షా పత్రాల [illegible] కలిగించింది. పరీక్షాపత్రంలో మూడింట రెండు వంతులు [illegible] ప్రశ్నాపత్రాలు [illegible].

ఇటీవల కాలంలో జరిగిన ఆందోళన ఫలితంగా అనేక పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేయడం సాధ్యం కానందువల్ల విద్యార్థులకు వీలుగా ప్రశ్నలను తగ్గిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షా కమీషనర్ కార్యాలయం ప్రతినిధి ఒకరు చెప్పారు. తెలంగాణాలో 1969 జూన్ 3 నుండి పబ్లిక్ పరీక్షలు జరుగనున్నవి.

శ్రీధరరెడ్డి ఎన్నికకు పలువురి హర్షం

హైదరాబాద్, మే 25

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడుగా విద్యార్థి నాయకుడు శ్రీ శ్రీధర్ రెడ్డి ఎన్నిక కావడంపట్ల తెలంగాణా న్యాయవాదుల ఫోరం సభ్యుడు శ్రీ ఎం. నారయ్య హర్షం ప్రకటించారు.

ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి ఉద్యమ అగ్రగామిగావున్న శ్రీ శ్రీధరరెడ్డిని అధ్యక్షుడిగా ఎన్నుకోవడం యువకులను ప్రోత్సహించడానికి సముచితమైనదని ఆయన అన్నారు.

ప్రజాసమితి అధ్యక్షుడిగా శ్రీ ధర్ రెడ్డి [illegible] వ్యక్తం చేశారు.

అవినీతిపరులైన రాజకీయ నాయకులను ఉద్యమానికి దూరంగా వుంచవలసిందిగా తెలంగాణా ప్రజలకు ప్రత్యేకించి యువకులకు నగర ఎస్. ఎస్. పి. కార్యదర్శి శ్రీ యన్. నరసింహారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

లక్ష రూపాయలు సంపాదించండి !
నెలవారీ 10 రూపాయలు వాయిదా పద్ధతిని ఆర్ట్ మోడల్ జపాన్ మోడల్, డీలక్స్ ట్రాన్సిస్టర్ మెషిన్ ఎక్కడైనా [illegible] ఉన్న సంగీతంతో ఆనందించుడు. ఉచిత ప్రభుత్వ లాటరీ టిక్కెట్లకు నేడే వ్రాయండి:
COOPEX INDIA (27)
P. Box 1616 - DELHI-6.

నెలవారీ 15 రూ॥ తేలిక వాయిదాల పద్ధతిని స్టాండర్డ్ జపాన్ మోడల్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ఆల్‌వరల్డ్ 3 బాండ్ 8 ట్రాన్సిస్టర్స్ డబల్ స్పీకర్ ఖరీదు రు.300/- అతి తక్కువలో అందమైన 69 వర్స్ డైరీతో అన్ని గ్రామాలకు పట్టణాలకు పంపబడును. వ్రాయండి
TOKYO AGENCIES (VAV)
Post Bag No. 11, NEW DELHI-1

సోవియట్ యూనియన్ గురించిన విశేషాలు తెలిపే గ్రంథాలు

1.	రష్యన్ స్వభావము	-అలెక్సేయ్ తోల్‌స్తోయ్	0-20
2.	సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు	-మకరెంకో	3-00
3.	లెనిన్ గురించి ఆత్మబంధువుల స్మృతులు		1-80
4.	మధ్యఆసియాలో సోషలిజం	-రోసల్యాకోవ్	1-00
5.	నా స్మృతిపథంలో లెనిన్	-క్లారాజెట్కిన్	1-00
6.	సోషలిజం- వర్తమానం - భవిష్యత్తు -	-మొమొజాన్	0-20
7.	హిస్పార్ లోయ	-లుక్నిట్‌స్కీ	0-35

★

పోస్టేజి అదనం ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ఏలూరురోడ్, విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్,
సుల్తాన్‌బజారు, హైదరాబాద్.

ADMARK





ఒక చిత్రములో కృత్రిమమైన పండ్లు, మరియొక చిత్రములో అసలు పండ్లు వున్నాయి. ఏవి అసలు? ఏవి నకిలీ? [illegible]

మీరు ఏది అసలైనదో చెప్పగలరా?

ఒక మంచి ఉత్పత్తికి త్వరలోనే నకలీ ఉత్పత్తి చేయబడుతుంది. ఒక్కొక్కప్పుడు నకలీ వస్తువు అసలు ఉత్పత్తిలాగ కనబడుతుంది.
కిర్లోస్కర్ 5 హార్స్ పవర్/ఎవి 1 డీసెల్ ఎంజిన్‌కు రంగు, ఆకారము, సైజు మరియు పై డిజైన్‌కు ఎల్లప్పుడు నకలు తయారుచేయబడుతోంది. అయితే, కిర్లోస్కర్ ఎవి 1కు నాణ్యత, విశ్వసనీయత, మరియు సమర్థతతో పనిచేయుట, మొదలగు ప్రమాణములు కలవు. అందువలన నకలీదానికి, దానికి సరిసమానంగా ఎప్పుడూ చేయలేరు.
కిర్లోస్కర్ ఎవి 1, వ్యవసాయము మరియు పరిశ్రమ మొదలగు వివిధ ఉపయోగములకు అనువుగా వుండే "మల్టీ-పర్పస్" డీసెల్ ఎంజిన్.
దృఢత్వము, ఆధారపడదగిన, పొదుపుతనము, దీర్ఘకాలం మన్నిక మరియు నిరంతరము తృప్తికరంగా పని చేయుటలో దానికి అదే సాటియైనది. ఇంతేగాక, అది సత్వరం [illegible]. విస్తృతమైన ప్రమాణములు గల, కిర్లోస్కర్‌వారి, అమ్మకం తరువాత సర్వీసు సహాయం గలది.

Kirloskar
ఎవి 1-5 హార్స్ పవర్
డీసెల్ ఎంజిన్

అసలైన కిర్లోస్కర్ ఎవి 1-5 హార్స్ పవర్ ఎంజిన్‌ను కొనండి. ఎప్పుడు దాని నకలు దానంత బాగుండదు!

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

కిర్లోస్కర్ (R) కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లిమిటెడ్‌కు లైసెన్స్ కలిగిన కిర్లోస్కర్ ప్రొప్రయిటరీ లిమిటెడ్‌వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు.

"నేను ఆశించినదానికన్న అద్భుతములు కలిగినయ్'
అంటారు ఆంధ్ర న్యాయవాది, వ్యవసాయదారుడు
...శ్రీ కె. బాలకృష్ణ

"మెదక్ జిల్లాలో లక్ష్మీనగర్‌లోని మా లక్ష్మీ అగ్రికల్చరల్ ఫారంలోని నా భూముల్లో రెండేళ్ళనుంచి 'ఫాక్టంఫాస్' వాడుతున్నాను. నేను ఆశించినదానికన్న అద్భుత ఫలితాలు కలిగినయి. ఆ రెండేళ్ళల్లో పంట దిగుబడి చాలా ఎక్కువ అయింది.... ఈ ఎరువే ఈ ప్రాంతపు భూములకు అన్నివిధాలా తగినది."

కె. బాలకృష్ణ లక్ష్మీనగర్, (పోస్టు), మెదక్ జిల్లా (ఆం.ప్ర.)

శ్రీ బాలకృష్ణగారిలాగే మీరూ మీ భూముల్లో పంట దిగుబడి వృద్ధిచేసుకోండి. వెంటనే 'ఫాక్టంఫాస్' వాడటం మొదలుపెట్టి గొప్ప పంటలు పండించుకోండి!

ఫాక్టంఫాస్
(అమోనియం ఫాస్ఫేట్ 16 : 20)
ఇండియాలో మొట్టమొదటి ఎన్‌పి కాంప్లెక్స్ ఎరువు!

FACT ...Foremost name in fertilisers!

ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్కూర్ లిమిటెడ్,
ఉద్యోగమండల్, కేరళ స్టేట్.
ఏరియా ఆఫీసు: "షాపూర్ వాడి" హైదరాబాద్-4.

Criterion-FT-2122

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: ఎ. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ-4.